మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD | తెలుగు దిన పత్రిక | RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | శుక్రవారం | 31-10-2025 | సంపుటి : 14 | సంచిక :144 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Friday | 31-10-2025 | Volume :14 | Issue:144 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

## వరంగల్‌ను ముంచెత్తిన తుపాను.. సీఎం రేవంత్ కీలక ఆదేశాలు



**హైదరాబాద్, అక్టోబర్ 30 (నమస్తే హైదరాబాద్) :** మొంథా తుపాను వరంగల్ జిల్లాను ముంచెత్తింది. భారీ వరదలకు అనేక ప్రాంతాలు నీటమునిగాయి. ఈ క్రమంలో జిల్లాలో వరదలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. వరంగల్‌లో వరద బాధితుల కు అందించే సహాయక చర్యలను ముమ్మ రం చేయాలని సీఎం ఆదేశించా రు. వెంటనే అవసరమైనన్ని పడవలను అక్కడి కి పంపిం చాలని, వివిధ జిల్లాల్లో అందుబాటులో ఉన్న ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బందిని తక్షణమే తరలించాలని సీఎస్, డీజీపీకి ఆదేశాలు జారీ చేశారు. హైడ్రా సిబ్బందిని, హైడ్రా వద్ద ఉన్న వరద సహాయక సామాగ్రిని కూడా అత్యవసరమైన చోట వినియోగిం చుకునే చర్యలు చేపట్టాలన్నారు.

ముంపు ప్రాంతాల్లో ఉన్న వారిని వెంటనే సురక్షిత ప్రాంతానికి తరలించాలని, ఎక్కడైనా వరదలో ఇండ్ల కప్పులు, బంగ్లాలపై చిక్కుకున్న కుటుంబాలకు డ్రోన్ల ద్వారా తాగు నీటితో పాటు?, ఫుడ్ పాకెట్లు సరఫరా చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. కాగా.. రేపు (శుక్రవారం) వరంగల్ జిల్లాకు వెళ్లనున్న సీఎం... వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించ నున్నారు. రేపు వరంగల్, హుస్నాబాద్ ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించ నున్నారు .కాగా.. వరంగల్ నగరాన్ని మొంథా తుపాను అతలాకుతలం చేసింది. భారీ వర్షాలకు జనజీవనం స్తంభించింది. అనేక ప్రాంతాలు వరద నీటిలో చిక్కుకున్నాయి. వరంగల్ నగరంలోని 30 ముంపు కాలనీలతో పాటు హనుమకొండలోని 15 ముంపు కాలనీవాసులను సురక్షితంగా పునరావాస కేంద్రాలకు డిజాస్టర్ సిబ్బంది తరలించింది. హనుమకొండలో మూడు పునరావాస కేంద్రాలు, వరంగల్లో 9 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం

2లో



# మొంథా తుపాను ఎఫెక్ట్

## 4 లక్షల ఎకరాల్లో పంట నష్టం..

**హైదరాబాద్, అక్టోబర్ 30 (నమస్తే హైదరాబాద్) :** రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా మొంథా తుపాన్ అలజడి సృష్టించింది. భారీగా పంట నష్టం సంభవించింది. ఒక్క తెలంగాణలోనే 4 లక్షలకుపైగా ఎకరాల్లో పంట నష్టం జరిగింది. ఈ మేరకు మొంథా తుపాన్ పంట నష్టంపై తెలంగాణ వ్యవసాయ శాఖ ప్రాథమిక నివేదిక తయారు చేసింది. ఆ నివేదిక ప్రకారం తెలంగాణలో 4,47,864 ఎకరాల్లో పంట నష్టం జరిగింది. 2,53,033 మంది రైతులు పంటను నష్టపోయారు. 2,82,379 ఎకరాల్లో వరి, 1,51,707 ఎకరాల్లో పత్తి పంట నాశనం అయింది.వరంగల్ జిల్లాలో 1,30,200 ఎకరాలు.. ఖమ్మం జిల్లాలో 62,400 ఎకరాలు.. నల్గొండ జిల్లాలో 52,071 ఎకరాల్లో పంట నష్టం జరిగింది. వ్యవసాయ శాఖ మొత్తం 12 జిల్లాలు, 179 మండలాల్లో పంట నష్టం నమోదు చేసింది. పూర్తి స్థాయి సర్వేతో నష్టం ఇంకా పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరద ప్రభావిత జిల్లాల్లో త్వరలో పర్యటించనున్నారు. ఎకరాకు ఎంత పరిహారం ఇవ్వాలనే అంశంపై అధికారులు సీఎం రేవంత్‌తో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# డేంజర్‌లో 16 జిల్లాలు..

## నేడు వరంగల్‌కు సీఎం రేవంత్







**హైదరాబాద్, అక్టోబర్ 30 (నమస్తే హైదరాబాద్) :** మొంథా తుఫాన్ ప్రభావంతో రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 16 జిల్లాలపై తుఫాను ప్రభావం ఉంటుందని తెలిపారు. దీనిపై ముందస్తు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఇది వరి కోతల కాలం.. కానీ అనుకోని ఉపద్రవం రైతులకు ఆవేదన మిగులుస్తోందన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అధికారుల అందరి సెలవులు రద్దు చేసి క్షేత్రస్థాయిలో పర్యటించేలా చూడాలని కలెక్టర్లకు ఆదేశించారు. ఈదురు గాలులతో విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు.రోడ్లపై బ్రిడ్జిలు, లోలెవల్ కాజ్‌వేల వద్ద వరద నీరు నిలిచినా, రోడ్లు దెబ్బతిన్నా.. ట్రాఫిక్‌ను డైవర్ట్ చేయాలని అధికారులకు సీఎం రేవంత్ సూచించారు. అవసరమైతే తప్ప ప్రజలు రోడ్లపైకి రాకుండా అవగాహన కల్పించాలని తెలిపారు. అవసరమైనచోట అత్యవసర వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వరంగల్‌లో తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో అవసరమైన చోట హైడ్రా సేవలను వినియోగించుకోవాలని చెప్పారు. 24 గంటలు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించాలని అధికారులను ఆదేశించారు.అధికారులతో సమన్వయం చేసుకుని ఉమ్మడి జిల్లాల మంత్రులు, కలెక్టర్లను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. అలాగే.. కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమాచారాన్ని సంబంధింత జిల్లా ఇంచార్జ్ మంత్రికి తెలియజేయాలని పేర్కొన్నారు. కాలువలు, వాగులు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో స్థానిక ప్రజలను అప్రమత్తం చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. ప్రాజెక్టుల ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని వివరించారు. ప్రాణనష్టం, పశు నష్టం, పంట నష్టం జరగకుండా అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ఏ ఒక్కరి ప్రాణాలకు నష్టం జరగడానికి వీల్లేదని తేల్చి చెప్పారు. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఇవాళ్టి వరంగల్ ఆకస్మిక పర్యటన వాయిదా వేసుకున్నట్లు రేవంత్ వెల్లడించారు.కాగా, రేపు (శుక్రవారం) వరంగల్, హుస్నాబాద్ ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అధికారులు బాధితులను ఆదుకునే ప్రయత్నం చేయాలని పేర్కొన్నారు. ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇందుకు అవసరమైన అన్ని ప్రణాళికలను సిద్ధం చేసినట్లు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## హనుమకొండలో హై టెన్షన్..

### రోడ్డుపై వరద బాధితుల ఆందోళన




**హనుమకొండ అక్టోబర్ 30 (నమస్తే హైదరాబాద్) :** సమ్మయ్యనగర్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. కమిషనర్ చాహత్ , మేయర్ సుధారాణి వాహనాలను వరద బాధితులు అడ్డుకున్నారు. రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. తులసి బార్ దగ్గర గేట్లు ఓపెన్ చేయాలని డిమాండ్ చేశారు. గోపాల్పూర్ చెరువు మత్తడి వద్ద గేట్లు మూసివేయడంతోనే గండిపడి వరద తీవ్రత పెరిగిందని సమ్మయ్య నగర్ వాసులు ఆందోళన చేపట్టారు. అధికారులు ముందస్తు చర్యలు చేపడితే ఈ పరిస్థితులు ఉండేవి కాదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కాగా, హనుమకొండలో వరద ఉద్రిక్తత ఏర్పడింది. మొంథా తుఫాన్ కారణంగా పలు కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. భారీ వర్షాలకు రోడ్లు జలమయం అయ్యాయి. జనజీవనం స్తంభించింది. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజల ఇళ్ళలోకి వరద నీరు చేరడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాతావరణ శాఖ సైతం హనుమకొండ, వరంగల్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది.



2లో

## కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఖరారు

## జూబ్లీహిల్స్.. భిన్నంగా ఓటర్ పల్స్!



2లో

# కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఖరారు

హైదరాబాద్, అక్టోబర్ 30: తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైంది. రేపు (శుక్రవారం) మధ్యాహ్నం 12:15 గంటలకు కొత్త మంత్రి ప్రమాణస్వీకారం చేయనున్నారు. రేపు రాజ్‌భవన్‌లో కేబినెట్ మంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ క్రికెటర్ అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం చేస్తారు. ఈ క్రమంలో ప్రభుత్వం ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లను ముమ్మరం చేసింది. ప్రమాణస్వీకారోత్సవం జరిగే రాజ్‌భవన్ దర్బార్ హాల్‌ను ప్రోటోకాల్ అధికారులు పరిశీలించారు. మంత్రి ప్రమాణ స్వీకారానికి సీటింగ్ తదితర ఏర్పాట్లను అధికారులు పరిశీలిస్తున్నారు. కాగా.. 22 నెలల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు 11 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఆ తరువాత మరో ముగ్గరికి మంత్రులుగా అవకాశం ఇవ్వడంతో కేబినెట్‌లో మంత్రుల సంఖ్య 15కు చేరింది. ఇక మిగిలిన మూడు మంత్రి పదువులపై కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేసింది. ఈ మూడు మంత్రి పదవుల్లో మైనారిటీ వర్గానికి చెందిన వ్యక్తికి అవకాశం ఇవ్వాలని హైకమాండ్ భావించింది. ఈ క్రమంలో మాజీ క్రికెటర్ అజారుద్దీన్ పేరును అధిష్టానం ఖరారు చేసింది. అజారుద్దీన్‌కు హెూం, మైనారిటీ శాఖ ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇక మంత్రివర్గంలో మరో రెండు ఖాళీలకు అధిష్టానం ఎప్పుడు గ్రీన్ సిగ్నల్ ఇస్తుందో చూడాలి మరి. కాగా.. మైనారిటీని మంత్రివర్గంలోకి తీసుకోవాలని ఎప్పటి నుంచో ఆలోచన ఉందని.. అందులో భాగంగానే అజారుద్దీన్ కేబినెట్‌లోకి తీసుకుంటున్నట్లు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ చెప్పిన విషయం తెలిసిందే.

# వరంగల్‌ను ముంచెత్తిన తుపాను.. సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

1200 మందిని సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలించారు. గ్రేటర్ పరిధిలో ఏడు ప్రత్యేక బృందాలను వరంగల్ మహా నగర పాలక సంస్థ కమిషనర్ ఏర్పాటు చేసింది. ఏడు బృందాల ద్వారా సహాయ చర్యలను సిబ్బంది చేపట్టింది. మరోవైపు భారీ వర్షం నేపథ్యంలో పాఠశాలలకు జిల్లా కలెక్టర్ సెలవు ప్రకటించారు.

# ప్రాధాన్యత క్రమంలో సమస్యల పరిష్కారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు పాదయాత్ర చేపడుతున్నామని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు.డివిజన్ పరిధిలోని ప్రజా షెల్టర్ అపార్ట్మెంట్స్ లో పలు సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై గురువారం కార్పొరేటర్ ఉప్పలపాటి జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పర్యటించారు.ఈ మేరకు అపార్ట్మెంట్ వాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజా షెల్టర్ అపార్ట్మెంట్స్ సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు.డివిజన్ లో దశల వారీగా సమస్యలను పరిష్కరిస్తున్నామని అన్నారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణనలోకి తీసుకొని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ప్రత్యేక చొరవతో డివిజన్ అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతాల్లో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏ ఈ సంతోష్, వర్క్ ఇన్స్పెక్టర్లు నవీన్, అన్వర్, స్థానిక నాయకులు, ప్రతాప్ రెడ్డి నరేందర్ రెడ్డి, శివయ్య,కాసర్ల శ్రీనివాస్, గోపాల కృష్ణ, శివారెడ్డి, శంకర్, శివ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ప్రజల చూపు బిజెపి వైపు బోరబండ లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రచారం





**ఉప్పల్, అక్టోబర్ 30 ( నమస్తే హైదరాబాద్):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో బోరబండ డివిజన్ పరిధిలో గడప గడపకు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో దీపక్ రెడ్డి విజయం తద్దిమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు జూబ్లీహిల్స్ ప్రజలు నిరంతరం పడుతున్నారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, ఉప్పల్ నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, చంద్ర మౌళి, యోగేశ్వర్ రెడ్డి, క్రాంతికుమార్,మంజుల వాణి, అరుణ, కళావతి లావణ్య,నాచారం డివిజన్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్.. భిన్నంగా ఓటర్ పల్స్!

- అసెంబ్లీ ఎన్నికల్లో ఓ పార్టీ వైపు..
- పార్లమెంట్‌లో మరో పార్టీ వైపు మొగ్గు
- బస్తీలు, కాలనీలు, మైనారిటీలతో
- భిన్న వర్గాలు.. విభిన్న అభిప్రాయాలు
- పెద్ద సంఖ్యలో ఉండే సినీ కార్మికులు
- ఉప ఎన్నికలో ఎవరి మొగ్గు ఏ పార్టీకో?

**బంజారాహిల్స్, అక్టోబర్ 30 (నమస్తే హైదరాబాద్) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రస్తుతం టాక్ ఆఫ్ ది స్టేట్‌గా మారింది. ఇక్కడి ఫలితాలు భవిష్యత్ రాజకీయ పరిణామాలకు సంకేతమని ప్రధాన పార్టీలు భావిస్తున్నాయి. అందుకే ఈ ఎన్నికలో గెలుపు కోసం సర్వశక్తులూ ఒడ్డుతున్నాయి. ఇప్పటికే పార్టీ నేతలు, క్యాడర్‌ను భారీగా మోహరించాయి. బస్తీ, కాలనీ సంఘాలతోపాటు.. కుల సంఘాలతోనూ సమావేశాలు నిర్వహిస్తున్నారు. జూబ్లీహిల్స్ అనగానే అందరికీ గుర్తుకొచ్చేది సంపన్నులు ఉండే ప్రాంతం. కానీ, నియోజకవర్గ జనాభాలో అధికంగా ఉన్నది పేద, మధ్య తరగతి వర్గాలే. జూబ్లీహిల్స్ ప్రాంతం ఆ నియోజకవర్గం పరిధిలోనే లేకపోవడం మరో విశేషం. ఈ క్రమంలో అసలు జూబ్లీహిల్స్ నియోజకవర్గ నైసర్గిక స్వరూపం, అక్కడ ఏ వర్గం ఓటర్లు ఎంత మంది ఉంటారు? గత ఎన్నికల్లో ఎవరు ఎటువైపు మొగ్గు చూపారు? గత, ప్రస్తుత పరిణామాల్లో వచ్చిన మార్పు ఏంటి? ఇప్పుడు ఇక్కడి ఓటర్ల ఆదరణ ఎవరికి ఉంటుంది? అన్నది ఆసక్తికరంగా మారింది. నియోజకవర్గంలో ఏడు డివిజన్లు షేక్‌పేట, ఎర్రగడ్డ, బోరబండ, రహ్మత్‌నగర్, వెంగళరావునగర్, యూసుఫగూడ, సోమాజిగూడ ఉన్నాయి. అన్ని డివిజన్లలోనూ భిన్న వర్గాల ఓటర్లు ఉన్నారు. ఎన్నికల్లో తీర్పునూ భిన్నంగా ఇస్తారు. ఒక్కో డివిజన్‌లో ఒక్కో పార్టీకి ఆదరణ ఎక్కువగా ఉంటుందని గత అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. ఏ డివిజన్‌లో ఏ పార్టీకి గతంలో ఆదరణ దక్కిందన్న దానిపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..

కాలనీలు, బస్తీల కలయిక..

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఏడు డివిజన్లలో షేక్‌పేట ఒకటి. సుమారు 55 వేల మంది ఓటర్లు ఉన్న ఈ డివిజన్‌లో మైనారిటీలు అధికంగా ఉంటారు. కాలనీలు, బస్తీల కలయికతోపాటు గేటెడ్ కమ్యూనిటీలూ ఉన్నాయి. దిగువ మధ్య తరగతి వర్గాలూ ఇక్కడ ఉంటారు. 2018లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపిన ఓటర్లు.. 2020 గ్రేటర్ ఎన్నికల్లో ఎంఐఎం వైపు నిలిచారు. 2023 అసెంబ్లీ ఎన్నికలు, 2024 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ స్వల్ప ఆధిక్యం సాధించింది. ఈసారి ఎంఐఎం మద్దతు కూడా ఉన్నందున ఉప ఎన్నికలో తమదే పైచేయి అని కాంగ్రెస్ అంటోంది. అయతే బీఆర్ఎస్ హయాంలో సంక్షేమ పథకాల లబ్ధిదారులు షేక్‌పేటలోనే అధికంగా ఉన్నారని, వారంతా దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌పై ఉన్న సానుభూతితో తమకే ఓటు వేస్తారని బీఆర్ఎస్ చెబుతోంది. కాగా, బీసీ, ఓసీ ఓటర్లు తమ వైపు ఉన్నారని బీజేపీ అంటోంది.నియోజకవర్గంలో అత్యంత కీలకమైన డివిజన్ బోరబండ. మైనారిటీలు, పేదలు, దిగువ మధ్యతరగతి ప్రజలు అధికంగా ఉండే ఈ డివిజన్‌లో పట్టు సాధించడం అన్ని పార్టీలకూ కత్తి మీద సాము లాంటిదే. ఇక్కడ 62 వేల పైచిలుకు ఓటర్లు ఉన్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికలు, 2020 జీహెచ్ఎంసీ ఎన్నికలతోపాటు 2023 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇక్కడ బీఆర్ఎస్ పైచేయి సాధించింది. అయితే 2024 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెసకు అధిక ఓట్లు వచ్చాయి.

రహ్మత్‌నగర్, ఎర్రగడ్డకు ప్రత్యేక స్థానం..

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అతిపెద్ద డివిజన్‌గా రహ్మత్‌నగర్‌కు ప్రత్యేక స్థానం ఉంది. సుమారు 65 వేల మంది ఓటర్లున్న ఈ డివిజన్‌లో.. మైనారిటీలు 60 శాతం ఉంటారు. వీరితోపాటు పేదలు, బీసీలు ఉండే బస్తీలే అధికం. దివంగత నేత పి.జనార్దన్‌రెడ్డి తన తల్లిదండ్రుల పేరిట స్థాపించిన ఎస్పీఆర్ హిల్స్‌లో సుమారు 23 వేల మంది ఓటర్లు ఉంటారు. కార్మికనగర్‌లో 21 వేల మంది దాకా ఉంటారు. జవహర్‌నగర్, ఓంనగర్, నేతాజి సుభాష్ చంద్రబోస్ నగర్ వంటి బస్తీల ఓటర్లు కూడా కీలకం. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ వైపు మొగ్గు చూపించిన ఓటర్లు.. 2020 గ్రేటర్, 2023 అసెంబ్లీలో బీఆర్ఎస్ వైపు నిలిచారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెసకు భారీ మెజారిటీ అందించారు. ఈసారి ఇరు పార్టీలకు చెందిన అగ్రనేతంతా ఇక్కడే మోహరించారు. ఇక ఎర్రగడ్డ డివిజన్‌లో బస్తీలతో పాటు కొన్ని కాలనీలు ఉన్నప్పటికీ.. ఇక్కడ మైనారిటీలే కీలకం. అయితే జనప్రియ, కల్పతరు, బ్రిగ్రేడియర్ వంటి బహుళ అంతస్థుల అపార్ట్‌మెంట్‌లు కూడా ఈ డివిజన్ పరిధిలోనే ఉన్నాయి. ఆయా అపార్ట్‌మెంట్‌లలో సుమారు 12 వేలకు పై చిలుకు ఓటర్లు ఉన్నారు. సైలంట్ ఓటర్లంతా ఇక్కడే ఉంటుండటంతో డివిజన్ ఏ పార్టీ వైపు మొగ్గు చూపిస్తుందన్నది చెప్పడం కష్టమే. 2018లో కాంగ్రెసకు, 2020 గ్రేటర్‌లో ఎంఐఎం, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, 2024 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇక్కడ ఆధిక్యం సాధించాయి. అరుతే బీజేపీకి కూడా అత్యధికంగా ఇక్కడి నుంచే ఓట్లు పోలవుతాయి.

విద్యావంతులు, సినీ కార్మికులు.. విద్యావంతులు ఎక్కువగా నివసించే ప్రాంతంగా వెంగళరావు నగర్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. వెంగళరావునగర్, సిద్ధార్థనగర్ కాలనీలు అన్నిపార్టీలకు కీలకం. జవహర్‌నగర్ లాంటి బస్తీల్లో కూడా కీలకమైన ఓటర్లు ఉంటారు. 2018 అసెంబ్లీ ఎన్నికలతోపాటు 2020 గ్రేటర్‌లో, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నిలబడ్డ ఓటర్లు 2024 పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం బీజేపీ పక్షాన నిలిచారు. ఒక రకంగా చెప్పాలంటే మూడు పార్టీలు ఇక్కడ బలంగా ఉన్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక యూసుఫగూడ డివిజన్ సినీ పరిశ్రమలో బాగా పాపులర్. సినీ కార్మికులు ఎక్కువగా నివసించే కృష్ణానగర్ ఈ డివిజన్‌లోనే ఉంటుంది. మధురానగర్‌తోపాటు కృష్ణానగర్, వెంకటగిరి, యాదగిరినగర్ బస్తీల సమాహారంగా యూసుఫగూడ విస్తరించింది. సుమారు 43 వేల మంది ఓటర్లు ఉన్న ఈ డివిజన్‌లో మున్నూరుకాపులు, యాదవులు, గౌడలు అధికంగా ఉంటారు. ఇక్కడి ఓటర్లు 2018 అసెంబ్లీ, 2020 గ్రేటర్, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ వైపు నిలిచారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం బీజేపీకి మెజారిటీ కట్టబెట్టారు. ఇక ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్‌ల ఉమ్మడి డివిజన్ సోమాజిగూడ. శ్రీనగర్‌కాలనీ, నవోదయకాలనీ, శాలివాహననగర్, ఎల్లారెడ్డిగూడ, అంబేద్కర్‌నగర్, వడ్డెర బస్తీలు ఉన్న ఈ డివిజన్‌లో కాలనీ, బస్తీ ఓటర్లు కీలకం. మైనారిటీలు కూడా అధికంగా ఉండటంతో ఏ పార్టీకీ సరైన మెజారిటీ దక్కిన సందర్భాలు లేవు. 2018లో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, 2020 గ్రేటర్, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎసకు స్వల్ప మెజారిటీ లభించింది. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి మెజారిటీ దక్కింది.


# అయ్యో రైతన్న ..ఎంత కష్ట మొచ్చే...

**ఐకెపి కేంద్రంలో తడిముద్దయిన ధాన్యం**

**అకాల వర్షానికి తడిసిన ధాన్యం ఆందోళనలో రైతులు**



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల కేంద్రంలోని ఐకెపి కొనుగోలు కేంద్రంలో అకాల వర్షానికి ధాన్యం తడిసి ముద్దయింది. బుధవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి ధాన్యం తడిసిపోవడంతో రైతుల పరిస్థితి దయనియంగా మారింది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు నిల్వ ఉంచిన ధాన్యం వర్షపు నీటిలో తడిసి నాణ్యత కోల్పోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలు అకాల వర్షాల వల్ల దానం తడిసి నాణ్యత పడిపోయి కొనుగోలుకు పనికిరాని పరిస్థితి ఏర్పడింది .తమ కష్టార్జితం వర్షానికి తడిసిపోవడంతో రైతులు తీవ్ర దుఃఖంలో ఉన్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఐకెపి మరియు పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధికారులు. సిబ్బంది రైతులు పండించిన వడ్లు గురించి శ్రద్ధ



వహించక పోవడంతో మాచర్ వచ్చిన తూకం వేయకపోవడంతో తుఫాన్ దెబ్బతో వడ్లు అన్ని కొట్టుకపోవడంతో పాటు టర్ఫిన్ పరదాలు రైతులకు సకాలంలో అందజేయకపోవడంతో వడ్ల కుప్పలు తడిచిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి దేవరుప్పుల మండల వ్యాప్తంగా వారం రోజుల నుంచి వచ్చిన మ్యాచర్ వడ్లను వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని రైతులు కోరారు. ఐకెపి సెంటర్లో వర్షపు వల్ల ఎండిన వారి ధాన్యం తడిసి ముద్దయి వచ్చిన మ్యాచరు కూడా పడిపోయింది. ప్రభుత్వం వెంటనే స్పందించి తడిసిన ధాన్యాన్ని కూడా వెంటనే కాంటాలు చేయించి వెంటనే వరి ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు వెంటనే తరలించాలని ప్రభుత్వాన్ని రైతులు కోరుతున్నారు.

# ఉదృతంగా ప్రవహిస్తున్న బిక్కేరు వాగు

**తిరుమలగిరి అక్టోబర్ 30 నమస్తే హైదరాబాద్ ప్రతినిధి** తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని అనంతారం చిర్ర గూడూరు గ్రామాల మధ్య ఉన్న బిక్కేరు వాగు గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఉదృతంగా ప్రవహిస్తు0దడం తో రైతులు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు, గత మూడు నాలుగు సంవత్సరాలుగా వర్షాలు సక్రమంగా కురవక ఏదో నామమాత్రంగా బిక్కేరు వాగు ప్రవహించడంతో కొద్దిగా రైతులు బిక్కెరు పరిసర ప్రాంతాల్లో ఉన్న తమ వ్యవసాయ పంటలను బోరు మోటాల ద్వారా ఆధారపడి సాగు చేశారు , బిక్కేరు వాగు పరిసర పి ప్రాంతంలోని జనగామ జిల్లా దేవరప్పుల యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల సూర్యాపేట జిల్లాలోని తిరుమలగిరి నాగారం వర్ధమానుకోట జాజిరెడ్డిగూడెం శాలిగౌరారం కోటమ్మర్తి చిరగుడూరు తదితర మండలాల రైతులు బిక్కేరు వాగు పై ఆధారపడి సాగు చేస్తున్నారు, గతంలో బిక్కేరు వాగు తోపాటు మూసి పరివాహ ప్రాంతం నుండి పెద్ద ఎత్తున ఇసుక రవాణా చేయడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి రైతులు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు కానీ నేడు ఈ ప్రాంతం నుండి ఇసుక తరలింపును నిషేధించడంతోపాటు చెక్ డ్యాములు నిర్మించడం మూలంగా నీరు నిలవడంతో భూగర్భ జలాలు నీటిమట్టం పెరిగి చుట్టుపక్కల ఉన్న రైతుల బావుల్లో నీరు సమృద్ధిగా లభిస్తున్నది అలాగే వ్యవసాయ బోర్లు కూడా నీటిమట్టం తిరగడంతో రైతులు ఆనంద0 వ్యక్తం చేస్తున్నారు

అలాగే శ్రీరాంసాగర్ రెండవ దశ కింద కూడా వేలాది ఎకరాల భూములను సాగు చేస్తున్నారు దీంతో రైతన్నలు పూర్తిగా వ్యవసాయమైన ఆధారపడి సాగు చేస్తుండడంతో ఐకెపి కేంద్రాలతో పాటు మార్కెట్కు వేలాది బస్తాల ధాన్యాన్ని రైతులు తరలిస్తున్నారు ప్రభుత్వం రైతులకు ఐకెపి కేంద్రాలను ప్రారంభించడంతో తమ ధాన్యాన్ని విక్రయించుకుంటున్నారు, బాగా అంతారం బిక్కేరు వాగు ఉదృతంగా ప్రవహిస్తుంది. దీంతో స్థానిక ఎస్సై వెంకటేశ్వర్లు ఏ లాంటి ప్రమాదం జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు



## కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌కు మద్దతుగా జగదీశ్వర్ గౌడ్ తో కలిసి మంత్రి జూపల్లి ఎన్నికల ప్రచారం...



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా మంత్రి జూపల్లి కృష్ణారావు ఎర్రగడ్డలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు గురువారం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్,ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ లతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హస్తం గుర్తుకు ఓటేసి నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.అనంతరం మంత్రి జూపల్లి మాట్లాడుతూ హైదరాబాద్ నగర అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. ప్రజల మీద అప్పులు, వడ్డీలబారం మోపారని ధ్వజమెత్తారు. అయినా ఎక్కడ సంక్షేమ ఆగకుండా కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ మూడేళ్లే కాదు వచ్చే ఐదేళ్లు కూడా తమ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని స్పష్టం చేశారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకీ ఓటుతో రుణం తీర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఇది జూబ్లీహిల్స్ ఎన్నికే కాదు.. రాష్ట్రం, దేశం చూస్తున్న ఎన్నిక అని చెప్పారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు,శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్పొరేటర్,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కంటెస్టెడ్ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,బ్లాక్ అధ్యక్షులు,డివిజన్ ఇన్చార్జులు,మైనార్టీ సోదరులు,లేబర్ సెల్ నాయకులు,మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు,సోదరీమణులు,యువ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు,సేవాదళ్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భీమ దేవరపల్లి మండలానికి చెందిన భార్యాభర్తలు గలంతైన ఇసం పెల్లి ప్రణయ్ కల్పన



**నమస్తే హైదరాబాద్:** భీమదేవరపల్లి మండలం పరిధిలోని బుధవారం రోజు సాయంత్రం సంఘటన చోటు చేసుకుంది కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం మోత్కులపల్లివాగుల్లో విషాదం చోటు చేసుకుంది భీమదేవరపల్లి మండలానికి చెందిన ఇసం పెల్లి ప్రణయ్ కల్పన దంపతులు బుధవారం రాత్రి గలంతు అయ్యారు వివరాల ప్రకారం దంపతులు అత్తగారి ఇల్లు అయినా అక్కన్నపేటకు వెళుతుండగా మల్లారం వద్ద రోడ్డు దెబ్బతినడంతో వేరే దారిగా మోత్కులపల్లి వాగు మార్గంలో వెళ్లారు వాగు నీరు ఎక్కువగా ఉండడంతో దాటే ప్రయత్నంలో టూ వీలర్ బండితోపాటు నీటిలో కొట్టుకుపోయారు ఉదయాన్నే రైతులు పొలాలకు వెళ్లినప్పుడు చెరువు దగ్గర టు వీలర్ బండి కనిపించడంతో బండి నెంబర్ ద్వారా దంపతులను గుర్తించారు సమాచారం అందుకున్న పోలీసులు రెవెన్యూ సమాచారం అందుకున్న పోలీసులు రెవెన్యూ, రేస్క్యూ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని వాగు చెరువు పరిసరాలలో గాలింపు చర్యలు ప్రారంభించారు స్థానికులు పెద్దలు అధిక సంఖ్యలో చేరి సిబ్బందికి సహకరిస్తున్నారు ఈ ఘటన ప్రాంతంలో విషాదం నెలకొంది .

# నవంబర్ 1న బీసీ సదస్సు పోస్టర్ ఆవిష్కరణ





**హైదరాబాద్, అక్టోబర్ 30 ( నమస్తే హైదరాబాద్):** తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో నవంబరు 1 వ తేదీన బీసీ సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు ఆ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం. నరసయ్య తెలిపారు. ముషీరాబాద్ తెలంగాణ జన సమితి కన్వీనర్ మెరుగు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో గాంధీనగర్ లో బీసీ సదస్సు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల అంశాన్ని 9వ షెడ్యూల్లో చేర్చి పార్లమెంటులో చట్ట సవరణ చేయాలని డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్ల అమలు సాధనకై తెలంగాణ జన సమితి నవంబర్ ఒకటో తేదీన బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో బిసి సదస్సు ఏర్పాటు చేసిందని ఆయన వెల్లడించారు. ఈ సదస్సుకు ముషీరాబాద్ నియోజకవర్గంలోని బీసీ సోదరులందరూ హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ డివిజన్ జన సమితి అధ్యక్షుడు గుండెల్లి రవీందర్ యాదవ్, నగర ఉపాధ్యక్షుడు పునిరెడ్డి జయపాల్ రెడ్డి నాయకులు గడ్డం శంకర్, సత్యనారాయణ, కృష్ణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి కేంద్రాలను పరిశీలించిన తిరుమలగిరి మండల తాసిల్దార్ హరిచంద్ర ప్రసాద్



**తిరుమలగిరి, అక్టోబర్ 30 (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మండలం లోని మాలిపురం, రాజన్నకొక్యానాయక్ తండా,తొండ, మామిడాల, వెలిశాల, బండ్లపల్లి గ్రామాల లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల వ్యవసాయఅధికారి,నాగేశ్వర్ రావు, సి సీ ఐకేపీ,నాగయ్య,గారితో కలిసి సందర్శించడం జరిగింది, కొనుగోలు కేంద్రం లోని ధాన్యం ను అరబెట్టాలని, టార్పాలిన్ లను అందుబాటులో ఉంచుకోవాలని, రైతుల క్రమసంఖ్య నమోదు చేయాలనీ, కనీస అవసరాలను అందుబాటులో ఉంచుకోవాలి, తేమ శాతం వచ్చిన కుప్పలను ట్యాగ్ చేసిన మిల్లు లకు పంపించాలని తహసీల్దార్ బాశెట్టి హరిప్రసాద్ కోరారు.

## విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసులు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తారు
## - ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి నాగరాజు







**ఉప్పల్, అక్టోబర్ 30 ( నమస్తే హైదరాబాద్):** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాలలో భాగంగా గురువారం ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ స్టేషన్ ఆధ్వర్యంలో ఉప్పల్ రింగ్ రోడ్డులో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి. నాగరాజు మాట్లాడుతూ విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరుల ఆశయాలను, మన చట్టాలను గౌరవించుట ద్వారా రోడ్డు నియమాలను పాటించుట ద్వారా వారి ఆశయాలను గౌరవించవచ్చునని పేర్కొన్నారు.ప్రజా సంరక్షణ, సమాజ భద్రత కోసం వేలాది మంది పోలీసులు ప్రాణాలు అర్పించారని, వారి త్యాగాలు శాశ్వత స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. పోలీసు అమరుల కుటుంబాలకు ప్రభుత్వం, పోలీసులు, ప్రజలు అండగా నిలుస్తూ మనోధైర్యాన్ని నింపుతున్నారని పేర్కొన్నారు. పోలీసుల అమరవీరుల వారోత్సవాల్ని నిర్వహించడం ద్వారా వారి త్యాగాలను మరోసారి గుర్తుకు చేసుకొని వారి ఆశయ సాధన కృషి చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమలవీరుల త్యాగాలు చరిత్రలు స్థిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. ఈ సందర్భంగా పోలీసు అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్సై లు, సిబ్బంది పాల్గొన్నారు.

## నలుగురికి నేరస్తులకు ఆరు నెలల జైలు శిక్ష, జరిమాన విధించిన కోర్టు

**తిరుమలగిరి, అక్టోబర్ 30 (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మండలం బండ్లపల్లి గ్రామానికి చెందిన, లింగంపల్లి నరసింహస్వామి, లింగంపల్లి వెంకటేశ్వర్లు, లింగంపల్లి లక్ష్మి, లింగంపల్లి సుజాత లకు 2017 లో వ్యవసాయ బావి వద్ద జరిగిన గొడవలో తిరుమలగిరి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. ఈ కేసు గురువారం తుంగతుర్తి కోర్ట్ లో విచారణ చేపట్టారు జడ్జి ఎండి. గౌస్ పాషా నేరస్తులకు ఒక్కొక్కరికి ఆరు నెలలు సాధారణ జైలు శిక్ష, 500 రూపాయలు జరిమానా విధించినారు. ఇట్టి కేసులో ప్రాసిక్యూషన్ తరపున లక్ష్మణ్ నాయక్ పీపీ వాదనలు వినిపించారు. తిరుమలగిరి కోర్ట్ కానిస్టేబుల్ జంగం సైదులు, తిరుమలగిరి ఎస్ ఐ వెంకటేశ్వర్లు ప్రాసిక్యూషన్ కి సహకరించారు.

## జూబ్లీహిల్స్ ఎలక్షన్ ప్రచారంలో దూసుకుపోతున్న ఉప్పల్ నాయకులను ప్రశంసించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**ఉప్పల్, అక్టోబర్ 30 ( నమస్తే హైదరాబాద్):** జూబ్లీహిల్స్ ఎలక్షన్ ప్రచారంలో తనదైన శైలిలో వినూత్న ప్రచారంతో దూసుకుపోతున్న ఉప్పల్ బూత్ ఇన్చార్జీలు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,ఎదుల కొండల్ రెడ్డి,మాస శేఖర్,కోకొండ జగన్ ,చేర్యాల శ్రీనివాస్,నీ మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో మాట్లాడుతూ ఉప్పల్ నాయకులు బాగా కష్టపడి పని చేస్తున్నారని వారిని ప్రశంసించడం జరిగింది. అనంతరం మాజీ మంత్రి మాట్లాడుతూ పార్టీకి అంకితభావంతో పనిచేసిన ప్రతి ఒక్కరికి పార్టీలోతగిన గుర్తింపు లభిస్తుందని మునుముందు మంచి అవకాశాలు వస్తాయని అంకితభావంతో ప్రతి ఒక్కరూ పనిచేసే పార్టీ విజయానికి కృషి చేయాలని అన్నారు.కార్యక్రమంలో శ్యామ్, బంటి,సాయి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం.ఆర్.ఎఫ్ చెక్కును లబ్ధిదారునికి అందజేత



**నమస్తే హైదరాబాద్):**వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అదేశాల మేరకు ఈ రోజు ల్యాబర్తి గ్రామంలో సీఎం.ఆర్.ఎఫ్ చెక్ పంపిణీ చేయడం జరిగింది
ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మార్గదర్శకత్వంలో ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని గ్రామ కాంగ్రెస్ నాయకులు తెలిపారు.
ఈ కార్యక్రమాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిదుముల్ల భాస్కర్ చేతుల మీదుగా ఐత రాజు కి 25000/- రూపాయల చెక్ ఇవ్వడం జరిగింది.
కార్యక్రమంలో ముఖ్య నాయకులు ఎర్రం లక్ష్మీనారాయణ, సంకినేని దేవేందర్ రావు, బత్తిని రాజబాబు, మడత బిక్షపతి, సంకినేని గంగరాజు, రావుల నరసింగం,రావుల గంగయ్య , సురారపు నిరంజన్, ఆకులపెల్లి చెరాలు మరియు యూత్ నాయకులు చిదుముల్ల ప్రశాంత్, చిదుముల్ల నాగరాజు, చిదుముల్ల రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు వీల్ చైర్ అందించిన రాజమాత ఫౌండేషన్



**పోచారం అక్టోబర్ 30 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ లోని వికలాంగుల కాలనీలో వీల్ చైర్ అవసరం ఉందని ప్రతిపాద పంపిన గా, రాజమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీల్ చైర్ వికలాంగురాలైన ఉమారాణి కి ఇవ్వడం జరిగింది. ఉమారాణి మాట్లాడుతూ నాకు వీల్ చైర్ అందించిన రాజమాత ఫౌండేషన్ మరియు వారి సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# దేవునూరు లో రైతన్నల కష్టాలు

## ధర్మసాగర్ రిజర్వాయర్ గేట్లు ఎత్తేముందు సమాచారం లేదని రైతుల ఆవేదన



**ధర్మసాగర్, అక్టోబర్ 30 (నమస్తే హైదరాబాద్ ):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవనూరు గ్రామంలో ముంతా తుఫాన్ వల్ల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పంటలు చేతికొచ్చే ముందు కేవలం ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రైతులు గత 4,5 సంవత్సరాల క్రితం నుండి పంటను నష్టపోతున్నారు ధర్మసాగర్ చెరువు కు భారీగా నీరు చేరడం వల్ల ముంపు ప్రాంతాలకు ముందుగా సమాచారం ఇవ్వకుండా రిజర్వాయర్ గేట్లను ఎత్తడం వల్ల చాలామంది రైతులు చేతికొచ్చిన పంటలు నీటిపాలయ్యాయి కానీ ప్రభుత్వం తరపున రైతులకు ఎలాంటి సహాయం లేదు రైతులకు కనీసం ప్రభుత్వం నుండి సహాయం చేయాలని గ్రామ రైతులు కోరుతున్నారు అలాగే రిజర్వాయర్ గేట్లు ఎత్తేముందు కనీసం సమాచారం ఉంటే రైతులు తగు జాగ్రత్తలు తీసుకొని ఉండేవారని అంతేకాక రెండు సంవత్సరాల కింద తుమ్మనపల్లి శివయ్య రెండు ఎడ్లు మరియు ఈ సంవత్సరం రెండు గేదెలు ఒకే రైతు నష్టపోవడం జరిగింది అందుకుగాను ఆ రైతుకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా చేతికొచ్చిన పంట నీటిపాలైందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం సకాలంలో చెల్లించగలరని ప్రభుత్వాన్ని వేడుకున్నారు మరియు పంట నష్టం జరిగిన ప్రతి ఒక్క రైతుకి నష్టపరిహారం ప్రభుత్వం తరఫున ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు



# ఆదర్శ వృద్ధ అనాధాశ్రమంలో రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు తనయుడు రేగళ్ల కరుణ్ తేజ రెడ్డి జన్మదిన వేడుకలు



**ఉప్పల్, అక్టోబర్ 30 ( నమస్తే హైదరాబాద్):** కాప్రా డివిజన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రేగళ్ల సతీష్ రెడ్డి,వారి చిన్న కుమారుడు రేగళ్ల కరణ్ తేజ రెడ్డి, బుధవారం రాత్రి ఘనంగా పుట్టినరోజులు వేడుకలు నిర్వహించారు. స్థానిక ఆదర్శ వృద్ధ అనాధాశ్రమంలో పుట్టినరోజు జరుపుకున్నారు. అనంతరం రేగళ్ల సతీష్ రెడ్డి చిన్నపిల్లలకు చిన్నప్పటినుండి సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్క తల్లిదండ్రులు పిల్లలకు నేర్పించాల్సింది గా కోరారు. పెద్దవారి ఆశీస్సులు తీసుకోవడం నిండు నూరేళు అష్ట ఆయురారోగ్యాలతో కలకాలగా జీవించాలని వారు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బాల్ రెడ్డి,మన స్నేహం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# తుఫాన్ బాధితులకు కూరగాయలు పంపిణీ ఎమ్మెల్యే క్లాస్మేట్స్



**నమస్తే హైదరాబాద్):** ముంథా తుఫాన్ కారణంగా ఇళ్లల్లోకి నీళ్లు ప్రవేశించి, పనులకు వెళ్లలేని పేదలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచనతో వారి క్లాస్మేట్స్ సుమారు 100కు పైగా పేద కుటుంబాలకు కూరగాయలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు చేతుల మీదుగా కూరగాయలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లేశ్వరరావు మాట్లాడుతూ నిరంతరం పేద ప్రజల కోసం, కందుకూరు నియోజకవర్గం అభివృద్ధి కోసం కష్టపడే శాసనసభ్యులు ఇంటూరు నాగేశ్వరరావు మీద గౌరవంతో క్లాస్మేట్స్ పేద ప్రజలకు కూరగాయల పంపిణీ చేయడం అభినందించదగ్గ విషయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఉన్నం కొండలరావు, బెజవాడ ప్రసాద్, ఉన్నం వీరాస్వామి, ముచ్చు శ్రీను, కొత్తపల్లి సురేష్, మురారిశెట్టి సుధీర్ కుమార్, చక్కా వెంకట కేశవరావు, కోటా కిషోర్ బాబు, ఎమ్మెల్యే క్లాస్మేట్స్ కాకుమాని ప్రవీణ్ కుమార్,కోరుకొండ అంజిబాబు, గల్లా వెంకట ప్రసాద్, పువ్వాడి నరసింగరావు, మద్ది ప్రసాద్, పాలూరి ప్రసాద్, పత్తిపాటి కోదండు, చలంచర్ల రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రామంతపూర్ జె ఎస్ పి ఎస్ ప్రభుత్వ హోమియో మెడికల్ కళాశాలలో 2025-2026 బి హెచ్ ఎం ఎస్ వైద్య విద్య విద్యార్థుల నూతన బ్యాచ్ పరిచయ కార్యక్రమం

## – హోమియోపతి మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ లింగరాజు ఆధ్వర్యంలో








**ఉప్పల్, అక్టోబర్ 30 ( నమస్తే హైదరాబాద్):** రామంతపూర్ లోని జేఎస్పీఎస్ ప్రభుత్వ హోమియో మెడికల్ కళాశాలలో కళాశాల గురువారం గురువారం 2025 2026 విద్యా సంవత్సరం బిహెచ్ ఎంఎస్ నూతన బ్యాచ్ పరిచయ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్, ఆయుష్ విభాగం అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ లింగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యాంటీ నార్కోటిక్ బ్యూరో విభాగం డిఎస్పి సైదులు, సీఐ శ్రీనివాసులు ముఖ్య అతిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు యాంటీ నార్కోటిక్ విభాగం కృషి చేస్తున్నట్టు వెల్లడించారు. విద్యార్థులు ర్యాగింగ్ కు గురికాకుండా పడాల్సిన జాగ్రత్తలను, మాదక దవ్యాలకు దూరంగా ఉంటే వారి భవిష్యత్తు ఎలా ఉంటుందో వివరించారు. ర్యాగింగ్ భూతానికి ఏ ఒక్క విద్యార్థి బలికాకుండా అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. మాదకద్రవ్యాలకు బానిసైనా వారి జీవితాలు ఎలా నాశనం అయ్యాయో కూలసీకంగా వివరించారు.ర్యాగింగ్, డ్రస్ వినియోగం నివారణకు ప్రభుత్వం అనేక కట్టడి చర్యలు చేపడుతూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంద ని పేర్కొన్నారు. అనంతరం జేఎస్పిఎస్ ప్రభుత్వ హోమియో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. లింగరాజు గత పది సంవత్సరాలుగా కళాశాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు అవసరమైన వసతులు కల్పిస్తూ, విద్యార్థులకు సరైన హాస్టల్ వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. హోమియోపతి వైద్య విద్య అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి ఈ కృష్ణమూర్తి మాట్లాడుతూ హోమియోపతి మెడికల్ కళాశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనతో పాటు వారి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రైవేటు కళాశాలలకు దీటుగా రామంతపూర్ ప్రభుత్వ హోమియో మెడికల్ కళాశాలలో అవసరమైన వసతులు కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా డ్రగ్స్కు దూరంగా ఉండాలని, సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని అందరూ ప్రతిజ్ఞ చేశారు.

# సోమాజిగూడ లో నవంబర్ 4న కేటీఆర్ పర్యటన

## – రూట్ మ్యాప్ పరిశీలించిన సబిత రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**సోమాజిగూడ, అక్టోబర్ 30( నమస్తే హైదరాబాద్):** సోమాజిగూడ డివిజన్ లో నవంబర్ 4వ తేదీన జరిగే టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి పర్యటన సందర్భంగా రూట్ మ్యాప్ ను పరిశీలిస్తున్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి, సోమాజిగూడ డివిజన్ పార్టీ అధ్యక్షుడు అప్పుఖాన్, మాజీ కార్పొరేటర్ మహేష్ యాదవ్, మధు యాదవ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# రహమత్ నగర్ డివిజన్ మీనాక్షి నగర్ లో నవీన్ యాదవ్ కు మద్దతుగా పరమేశ్వర్ రెడ్డి ఇంటింటి ప్రచారం





**జూబ్లీహిల్స్, అక్టోబర్ 30 ( నమస్తే హైదరాబాద్):** జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ లోని మీనాక్షి నగర్ లో ఇంటింటి ప్రచారంలో భాగంగా కాలనీ వాసులతో కలిసి వారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి, జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ తో కలిసి పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని అభ్యర్థిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను గురించి వారికి తెలియజేస్తూ, జరగబోయే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి వారి యొక్క పూర్తి మద్దతు ఇవ్వాలని కోరగా, వారు దానికి సానుకూలంగా స్పందించి పూర్తి స్థాయి మద్దతు ఇస్తామని తెలియజేయటం జరిగిందని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. రహమత్ నగర్ డివిజన్లో గత నాలుగు రోజులుగా చేస్తున్న ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని నవీన్ యాదవ్ స్థానికుడని ప్రతి ఒక్కరికి ఎప్పుడూ అందుబాటులో ఉంటారని ఆపదలో ఆదుకుంటారని ప్రజలు చెబుతున్నారని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ గెలుపు తధ్యమని పేర్కొన్నారు. తాము మీనాక్షి నగర్ లో నిర్వహించిన ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం లో రహమత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రెండు గోవులతో 200 గోవులను తయారు చేసిన యువకుడు..!




- అతడే తండు సైదులు గౌడ్
- పదిమందికి ఆదర్శంగా నిలుస్తున్న శ్రీకృష్ణ గోశాల



నమస్తే హైదరాబాద్ (కట్టంగూర్): గోవుల సంరక్షణ మానవాళికి ఎంతో ఉపయోగకరమని గ్రహించిన సాధారణ రైతు బిడ్డ నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలం మారుమూల గ్రామమైన కలిమెర గ్రామానికి చెందిన తండు సైదులు గౌడ్ తన సొంత వ్యవసాయ భూమి వద్ద రెండు గోవులతో 2017 లో గోశాల నిర్మాణం చేశాడు క్రమ క్రమంగా అక్కడ పరిస్థితి బాలేక మళ్ళీ 2019లో కట్టంగూర్ మండల కేంద్రంలో వినోద్, అశోక్ మిత్రుల సహాయంతో మళ్లీ గోషాల స్థాపించడం జరిగింది . వాహనాలలో కోతకు తరలిస్తున్న గోవులను పోలీసు వారు పట్టుకొని తమకు అప్పజెప్పేవారనీ అప్పజెప్పిన గోవులను వైద్యం చేసి సంరక్షణ చేసి పోషిన చేసే వారనీ తర్వాత ఘనజీవామృతం జీవామృతం తయారుచేసి ఇతను సొంత పొలానికి ఉపయోగించుకొని ప్రకృతి వ్యవసాయం చేసేవారని తెలిపారు. ఈరోజు నల్గొండ





జిల్లాలోని ఉత్తమ గోశాలగా పదిమందికి ఆదర్శంగా నిలుస్తుంది ఈ శ్రీకృష్ణ గోశాల ఉత్పత్తులలో పిడకలు గోమయ్య ప్రమిదలు, ధూప్ స్టిక్స్, అగరవత్తులు సాంబ్రాణి కప్స్, షుగర్ మ్యాథ్స్, హెూమంలో కట్టెలు ఇలా ఎన్నో రకాలుగా తయారు చేస్తూ కొంత మంది మహిళలకు జీవనోపాధి కలిగిస్తున్నారు . ఇంకా కొన్ని అనుబంధ సంస్థలకు కూడా ఉత్పత్తులను అందిస్తున్నారని సైదులు గౌడ్ మహారాష్ట్రలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీలో పంచగవ్య ఉత్పత్తుల శిక్షణ చేసి ప్రస్తుతం పంచగవ్య ఉత్పత్తులను తయారు చేస్తున్నారు ఇంకా మంచి ఆవులను పాడి పరిశ్రమగా అభివృద్ధి చేసి గోషాలను ఇంకా రైతులకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేసి ప్రకృతి వ్యవసాయ రైతులకు గోవులను కూడా పంపిణీ చేయాలని సంకల్పం పెట్టుకున్నారు మున్ముందు ఇంకా ఈ గోషాలను బలోపేతం చేయడానికి దాతలు సహకరించాలని కోరుకుంటున్నారు.

# నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే యశస్వి రెడ్డి





**నమస్తే హైదరాబాద్ :** నిన్న వర్షంలో సైతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం తీవ్రంగా ప్రచారం నిర్వహించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , నేడు భారీ వర్షాల నేపథ్యంలో తన నియోజకవర్గ ప్రజల భద్రతపై దృష్టి సారించారు. మొంథ తుఫాన్ ప్రభావంతో మహబూబాబాద్, జనగామ జిల్లాలలో విస్తారంగా వర్షాలు కురుస్తుండగా పాలకుర్తి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో రహదారులు దెబ్బతిని, చెరువులు పొంగి నీరు రోడ్లపైకి రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు..ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వెంటనే అధికారులను వెంటబెట్టుకొని పలు మండలాల్లో పర్యటించారు. ముఖ్యంగా తొర్రూరు మండలం లోని తొర్రూరు అమ్మాపురం, గుర్తూరు, రహదారి వద్ద వర్షపు నీరు రోడ్డు మీదుగా ప్రవహిస్తూ రాకపోకలకు అంతరాయం కలిగించడంతో వారు స్వయంగా అక్కడికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు.ఎమ్మెల్యే రోడ్డు పరిస్థితిని సమీక్షించి, అధికారులతో మాట్లాడి నీరు తగ్గే వరకు ఆ మార్గంలో వాహన రాకపోకలను నిలిపివేయాలని సూచించారు. ప్రజలు ప్రమాదాలను నివారించేందుకు అప్రమత్తంగా ఉండాలని, అవసరం ఉంటే మాత్రమే బయటకు రావాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ మొంథ తుఫాన్ ప్రభావంతో మన నియోజకవర్గంలో పలు ప్రాంతాలు నీటమునిగాయి. ప్రజల భద్రతే ప్రథమ కర్తవ్యం. అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండి పర్యవేక్షణ చేయాలి. ఎక్కడైనా రోడ్లు తెగిపోయినా, చెరువులు పొంగిపోయినా వెంటనే రిపోర్ట్ ఇవ్వాలి. ప్రజలు భయపడకుండా, అయితే అప్రమత్తంగా ఉండాలి. వర్షాల తీవ్రత తగ్గే వరకు ఇళ్లలోనే ఉండి సురక్షితంగా ఉండాలని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను అని తెలిపారు.అదే విధంగా వర్షాల కారణంగా రైతులు, విద్యార్థులు, వృద్ధులు ఇబ్బందులు పడకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మార్కెట్ యార్డులు, గ్రామీణ రహదారుల వద్ద నీరు నిల్వ కాకుండా చూడాలని సూచించారు.తన పర్యటనలో ఎమ్మెల్యే తో పాటు తొర్రూరు తహసీల్దార్, రోడ్లు %డ% భవనాల శాఖ ఇంజనీర్లు, మండల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.ప్రజలు ఎమ్మెల్యే తక్షణ స్పందన పర్యటన పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎప్పుడు ఎక్కడ ప్రజలు ఇబ్బందులు పడితే అక్కడికి చేరుకుని పరిష్కారం చూపే నాయకురాలు అంటూ స్థానికులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ని అభినందించారు..భారీ వర్షాల కారణంగా ఏర్పడిన సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం అన్ని విభాగాలను సిద్ధంగా ఉంచిందని, ఎటువంటి ప్రమాదం జరగకుండా ప్రజల భద్రత కోసం నియోజకవర్గం అంతటా పర్యటన చేశానని ఎమ్మెల్యే తెలిపారు..

# భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## సోషల్ మీడియా మాజీ రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్




**నమస్తే హైదరాబాద్ :** వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు సూచనల మేరకు వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కో ఆర్డినేటర్ అడుప మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మొంథా తుఫాన్ తీవ్ర స్థాయిలో ఉంటుందనే వాతావరణ శాఖ హెచ్చరికల సేపద్యంలో ప్రజలందరూ జాగ్రత్త వహించాలని మహేష్ అన్నారు. నేడు రేపు భారీ నుంచి అతి భారీ వర్షాలు తీవ్ర గాలులు విస్తాయని, వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసిన సేపద్యంలో ఏదైనా సమస్య ఏర్పడితే తక్షణమే అధికారులకు సమాచారం ఇచ్చి ప్రజలను అప్రమత్తం చేయవలసిందిగా బాధ్యత ప్రజలందరికీ కార్యకర్తలకు ఉందని మహేష్ అన్నారు. అలాగే చిన్నపిల్లలు కరెంటు స్తంభాల దగ్గరికి వెళ్లకుండా ఇంట్లో ఉండే విధంగా చూసే బాధ్యత తల్లిదండ్రులకు ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం ఇది గుర్తించి రెండు రోజుల పాఠశాలలకు సెలవులు కూడా ప్రకటించడం జరిగిందన్నారు. వారిని బయటికి వెళ్లకుండా చూడవలసిన బాధ్యత మీకే ఉంటుందని మహేష్ కోరారు

# పొలాలు మునుగెల ఉన్నాయి అధికారులు వెంటనే స్పందించండి



**నమస్తే హైదరాబాద్ :**నిన్న కురిసిన అకాల వర్షం మొంథా తుఫాన్ కి వర్ధన్నపేట మండలంలోని కొత్తపెల్లి నుండి అన్నారం వైపు వెళ్లే ఎస్.ఆర్.ఎస్.పి మినీ కెనాల్ ల్యాబర్తి నుండి పెరికవేడు వెళ్లే మార్గంలో రెండు చోట్ల గండి పడడం జరిగినది చేతికొచ్చిన పంట పొలాలు మునుగుతున్న అధికారులు ఇంతవరకు స్పందించక పోవడం దురదృష్టకారం. అధికారులు ఇప్పటికైనా స్పందించి త్వరితగతిన పనులు చేపించాలని రైతులు వేడుకొంటున్నారు.

# హైవేపై నిలిచిన నీటిని జెసిబి ద్వారా మళ్లించి వరద సహాయక చర్యలలో పాల్గొన్న ట్రాఫిక్ సీఐ సీతారెడ్డి





**నమస్తే హైదరాబాద్ :** కరీంనగర్ హనంకొండ హైవే పై చింతగట్టు క్యాంపు ఫ్లై ఓవర్ వద్ద వరద కారణంగా రోడ్డుపై నీరు భారీగా చేరడంతో ప్రయాణికులకు వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారడంతో హన్మకొండ హనంకొండ ట్రాఫిక్ సిఐ సీతారెడ్డి జెసిబి సహాయంతో డివైడర్ను తొలగించి నీటిని డ్రైనేజీలోకి మళ్ళించి ట్రాఫిక్కు అంతరాయం లేకుండా చేశారు ట్రాఫిక్ పూర్తిగా క్లియర్ అయ్యేవరకు అక్కడే ఉండి సహాయక చర్యల్లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు మరియు యునివర్సిటీ పోలీసులు పాల్గొన్నారు

# వరద ముంపు లో చిక్కుకున్న ప్రజలకు ఆహారం అందేలా చర్యలు, జిల్లా కలెక్టర్ డా.సత్య శారద

## వరద ప్రభావ ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్





**నమస్తే హైదరాబాద్ :** నిన్న కురిసిన అకాల వర్షానికి వరద ముంపు లో చిక్కుకున్న ప్రజలకు ఆహారం అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అన్నారు.ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్.ఎన్.నగర్ లో ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలు బోటు ఏర్పాటు చేసి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగిందని బి.ఆర్ నగర్ లో ప్రజలకు ఆహారం అందేలా చూడాలని ఆదేశించారు. నగర పరిధి లోని 40 వ డివిజన్ లోని బీరన్న కుంట ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి బాధితులను పరామర్శించి అందిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరద నీరు పూర్తి స్థాయి లో తగ్గేవరకు పునరావాస కేంద్రాన్ని విడిచి వెళ్లకూడదని, ఎన్టీఆర్ నగర్ సంతోష్ మాత కాలనీ ప్రాంతాల్లో వరద ఉధృతి కొనసాగుతున్నందున 12 మోరీ ప్రాంతం నుండి డ్రోన్ ద్వారా ఆహారాన్ని అందజేయడం జరిగిందని, వరద ప్రవాహం తగ్గిన అనంతరం బాధితులను ట్రాక్టర్ ద్వారా పునరావాస కేంద్రానికి తరలించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఎస్.ఆర్ నగర్ లో మృతి చెందిన వృద్ధుని కుటుంబ సభ్యులను కమిషనర్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్ తో కలిసి పరామర్శించారు. హన్మకొండ సెషన్స్ జడ్జి నిర్మలా గీతాంబా తో కలసి బాధితుల కోసం తయారు చేసిన ఆహార పొట్లాలను జడ్జి, సిపి, కలెక్టర్ లు సంయుక్తం గా అందజేశారు.ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు పల్లం పద్మ, తూర్పాటి సులోచన సారయ్య, గాంధే కల్పన నవీన్, డిఎట అనురాధ, డిఎం హెచ్ ఓ సాంబశివరావు, ఉప కమిషనర్ ప్రసన్న రాణి, తహసిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆందోళన వద్దు.....అండగా ఉంటా.....రాష్ట్ర మంత్రి కొండా సురేఖ







**నమస్తే హైదరాబాద్ :** వరంగల్ పరిధి ఎన్ఎన్ నగర్ బిఆర్ నగర్ వరద ముంపు ప్రాంతాలలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలిసి క్షేత్ర స్థాయి లో పర్యటించిన రాష్ట్ర మంత్రి కొండా సురేఖ.

వరద ముంపు బాధితులను పరామర్శించి, కొనసాగుతున్న సహాయక చర్యలను ప్రత్యక్షంగా మంత్రి సురేఖ సమీక్షించారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, ప్రతి బాధ్యత కుటుంబానికి అన్ని విధాలుగా సహాయం అందించేందుకు ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని వారికి మంత్రి కొండా సురేఖ భరోసా కల్పించారు.

# ఇరిగేషన్ డి.ఈ రాజుని నిలదీసిన వర్ధన్నపేట కొనారెడ్డి పరిసర ప్రాంత రైతులు


## మళ్ళీ,తెగితే,తప్పు,పట్టించుకోరా,మా రైతుల గోడు అధికారులకు పట్టదా మా పంటలు నాశనం అవుతున్నాయి అంటూ రైతుల ఆవేదన



**నమస్తే హైదరాబాద్ :**వర్ధన్నపేట కొనారెడ్డి చెరువులోకి మొంథా తుఫాన్ ప్రభావంతో కోణాచలం నుండి వచ్చే వరదనీరు భారీగా చేరి మత్తడి పోస్తుంది అయితే చెరువు లోకి వరద నీళ్లు వచ్చి,నిండినప్పుడే,అధికారులమంటూ వస్తారు తప్ప చెరువు కట్ట,జంగల్ కట్టింగ్,కట్ట పై మరమ్మత్తులు చెయ్యాలని స్థానిక రైతులు ఏ.ఈ,డి.ఈ,ఎస్.ఈ లకు అనేక మార్లు వినతిపత్రాలు ఇచ్చిన కూడా,పట్టించుకోక,పోగా కొనారెడ్డి చెరువు,మత్తడి వద్ద పేరుకు పోయిన జంగల్,కట్టింగ్,కట్ట,తెగిన,సమయంలో కట్టకు ఉన్న రివిట్ మెంట్(రాళ్లు)ని కూడా సరి చేయకపోవడంతో నీరు,పెరిగినప్పుడల్లా కట్ట కోతకు గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.కొనారెడ్డి చెరువు పై అధికారులు నిర్లక్ష్యానికి నిదర్శనమే నేడు చెరువులోకి నీరు చేరగానే పరుగున వచ్చి డి.ఈ రాజు హడావుడి చెయ్యడంతో రైతులు ఆక్రోశం చెందిన రైతులు నీరు రానిసమయంలో ఇటు గా రాలేని అధికారులు కొనారెడ్డి లోకి నీరు రాగానే హడావుడి చెయ్యడం ఏంటని నిలదీశారు.

# గోపాల్పూర్ చెరువు కోత కారణంగా మునిగిన కాలనీలను పరిశీలించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు








**నమస్తే హైదరాబాద్ :**గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ పరిధిలోని గోపాల్పూర్ చెరువు కోత కారణంగా వివేక్ నగర్, అమరావతి నగర్ తదితర కాలనీలు నీట మునిగిన నేపథ్యంలో నేడు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు క్షేత్రస్థాయిలో పరిస్థితులను స్వయంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా నీటమునిగిన ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి వారికి తగిన ఆహారం, త్రాగునీరు అందజేయాలని హన్మకొండ కలెక్టర్ తో ఫోన్ లైన్ లో మాట్లాడి సహాయక చర్యలు అందించాలని పలు శాఖల అధికారులతో ఎప్పటికీ అప్పుడు సహాయక చర్యలు చేపడుతూ పర్యవేక్షణలో ఉండాలని ఎమ్మెల్యే నాగరాజు విజ్ఞప్తి చేశారు. మొంథా తుఫాను ప్రభావంతో అకాల వర్షాల కారణంగా ప్రజల ఆస్తి నష్టం జరగడం దురదృష్టకరమని ఆయన తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వ సహాయాన్ని అందించే దిశగా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే నాగరాజు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సిరంగి సునీల్, డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు, కాంగ్రెస్ నాయకులు కందుకూరి పూర్ణచందర్, అనిత, చింత రమేష్ తో పాటు డివిజన్ నాయకులు వివిధ కాలనీ వారు తదితరులు ఉన్నారు.

# చిన్నారుల ఆకలి తీర్చిన అంగన్వాడిలు అభినందించిన మంత్రి సీతక్క



**నమస్తే హైదరాబాద్ :** వరద ప్రభావం తీవ్రంగా ఉన్న హన్మకొండలోనీ సమ్మయ్యనగర్, అమరావతినగర్, టీవీ టవర్ ప్రాంతాల్లో వరద ప్రభావిత ప్రాంతాల నుండి రక్షించబడిన పిల్లలకు వేడిగా వండిన బాలమృతం పంపిణీ చేసిన అంగన్వాడి సిబ్బంది అంగన్వాడి సిబ్బంది చొరవ తీసుకొని చిన్నారుల ఆకలి తీర్చినందుకు అభినందించిన మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

ముందా తుఫాను నేపథ్యంలో అంగన్వాడి సిబ్బంది చర్యలను అభినందించిన మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ శృతి ఓజా

# ముంపు ప్రాంతాలను పరిశీలించిన వరంగల్ కమిషనర్



**నమస్తే హైదరాబాద్ :** హనుమకొండ నగరంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నీట మునిగిన ప్రాంతాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా పలు కాలనీలలో గృహ నిర్బంధంలో ఉన్న ప్రజల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ ఉండాలన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వెంటనే స్పందించాలని కోరారు.

# ఈ ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

## కాంగ్రెస్ పార్టీని ఆదరించండి...భారీ మెజార్టీతో గెలిపించండి

## జూబ్లీహిల్స్ ఓటర్లకు మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి





**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గురువారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, సీహెచ్ విజయ రమణ రావు,ఇతర ముఖ్య నాయకులతో కలిసి ఎల్లారెడ్డిగూడ ప్రాంతంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. గడిచిన రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, “రైజింగ్ తెలంగాణ” కోసం భవిష్యత్తు ప్రణాళికలను ప్రజలకు వివరించారు. ప్రతిపక్షాలు పనిగట్టుకొని కావాలని చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలే అజెండాగా పని చేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి స్థానికంగా పాల్గొననున్న “కార్నర్ మీటింగ్” ఏర్పాట్లపై స్థానిక నాయకులతో కలిసి సమీక్షించారు. పార్టీ గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రతి వ్యూహాలపై కేడర్ కు దిశా నిర్దేశం చేశారు.



# పుణ్యక్షేత్రాల సందర్శనలో అపశ్రుతి

**నమస్తే హైదరాబాద్ :** పుణ్యక్షేత్రాల సందర్శనకు వెళ్లిన జిల్లావాసులకు అపశ్రుతి ఎదురైంది. ఉత్తరప్రదేశ్‌లో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో జిల్లాకు చెందిన 16 మందికి గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న వెంటనే కేంద్రపౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు స్పందించారు. వారికి మెరుగైన వైద్యం అందేలా చొరవ చూపారు. వివరాల్లోకి వెళితే.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం జౌన్‌పుర్‌లో గురువారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం సంభవించింది. జిల్లాలోని పలాస, కోటబొమ్మాళి, బ్రాహ్మణతర్లాకు చెందిన 16మంది గాయపడ్డారు. స్థానికులు వారిని సమీప ఆస్పత్రులకు తరలించగా.. చికిత్స పొందుతున్నారు. క్షతగాత్రుల్లో కోటబొమ్మాళి గ్రామానికి చెందిన బోయిన ముత్యాలరావు, ఉషారాణి దంపతులు, జామి కిషోర్ ఉన్నారు. వీరు కొత్తపేట, బ్రాహ్మణతర్లా, పలాస, పార్వతీపురంలో ఉన్న బంధువులతో కలిసి పుణ్యక్షేత్రాల సందర్శనకు వెళ్లారు. మొత్తం 70మంది వెళ్లగా అందులో కొత్తపేట, కొటబొమ్మాళికి చెందిన 40మంది ఉన్నారు. వీరంతా కాశీ-వారణాసిలో తొమ్మిది రోజులు పూజలు చేశారు. అక్కడ నుంచి గురువారం ఉదయం మూడు వాహనాల్లో అయోధ్యకు పయనమయ్యారు. 16 మంది ప్రయాణిస్తున్న ఓ వాహనాన్ని ఉత్తరప్రదేశ్‌లో లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో వాహనంలో ఉన్న 15 మందికి స్వల్పగాయాలయ్యాయి. బ్రాహ్మణతర్లాకు చెందిన వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయని వారితో యాత్రకు వెళ్లిన కోటబొమ్మాళికి చెందిన లాడి వెంకటేశ్వరరావు 'ఆంధ్రజ్యోతి'కి ఫోన్‌లో తెలిపారు.

జలుమూరు మండలం పెద్దదూగాం గ్రామానికి చెందిన పొట్నూరు సత్యనారాయణ, సత్యవతి దంపతులకు కూడా గాయాలయ్యాయి. కోటబొమ్మాళికి చెందిన బంధువులతో కలిసి వీరిద్దరూ ఈ నెల 19న కాశీ పయనమయ్యారు. ప్రస్తుతం వైద్యసేవలు అందడంతో తాము క్షేమంగా ఉన్నట్టు కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. పలాస మండలం బ్రాహ్మణతర్లా గ్రామానికి చెందిన పట్నాన వజ్రంమూర్తికి తలపై గాయాలు కాగా, ఆయన భార్య రమాదేవికి చేయి విరిగిపోయింది. ఈ దంపతులిద్దరూ ఈ నెల 18న పలాస నుంచి వారణాసికి రైలులో వెళ్లారు. అక్కడ గయా, ప్రయాగ, కాలభైరవ, అలహాబాద్ క్షేత్రాలను సందర్శించారు. వారణాసి నుంచి అయోధ్యకు వెళ్తుండగా ప్రమాదం జరిగిందని వారి బంధువులకు సమాచారం అందడంతో ఆందోళన చెందుతున్నారు.

కేంద్రమంత్రి భరోసా

ప్రమాద సమాచారం తెలుసుకున్న వెంటనే కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తక్షణ చర్యలు ప్రారంభించారు. ఢిల్లీ నుంచి క్షతగాత్రులను ఫోన్‌లో పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. జౌన్‌పుర్ కలెక్టర్, వారణాసి విమానశ్రయ అధికారులు, వైద్యులతో మాట్లాడారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. క్షతగాత్రుల ఆరోగ్యం మెరుగుపడుతోందని, వారిని సురక్షితంగా స్వస్థలాలకు తరలించేలా ఏర్పాట్లు చేస్తామని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు.

ఈ ఘటనపై జిల్లాఇన్‌చార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్, వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితులతో ఫోన్‌లో మాట్లాడి ప్రమాదం జరిగిన తీరు.. క్షతగాత్రులకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, జిల్లా కలెక్టర్‌తోపాటు.. అయోధ్య, జౌన్‌పుర్ కలెక్టర్‌లతో ఫోన్‌లో మాట్లాడారు. మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# మొంథా తుఫాన్ మిగిల్చిన నష్టం

## తుఫాన్‌తో దెబ్బతిన్న పంటలు

**నమస్తే హైదరాబాద్ :** మొంథా తుఫాన్ రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. మూడురోజులపాటు కురిసిన భారీ వర్షాలకు వందల ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. ఈదురుగాలుల ప్రభావానికి ఉద్యానపంటలు దెబ్బతిన్నాయి. వరి పంట నేలకొరిగింది. జిల్లాలో వెయ్యి ఎకరాల్లో వరి పంటకు, 130 ఎకరాల్లో పత్తికి నష్టం కలిగినట్టు ప్రాథమిక అంచనా. చేతికొచ్చిన పంటలు నీటమునగడంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. కళ్లాలు, రోడ్లపై ఆరబెట్టిన మొక్కజొన్న, ధాన్యం తడిసి మొలకలెత్తడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రభుత్వం భరోసా ఇచ్చినప్పటికీ, నేలకొరిగిన వరి చేలుతో దిగుబడి ఎలా ఉంటుందో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారు. పత్తి రైతు పరిస్థితి మరీ దారుణంగా ఉంది. కొమరాడ, సాలూరు, కురుపాం, పాచిపెంట తదితర మండలాల్లో పత్తి పూర్తిగా తడిసిముద్దయింది. ఇదే అదునుగా దళారులు దోపిడీకి పాల్పడుతున్నారు. తక్కువ ధరకు ఇస్తేనే పత్తిని కొనుగోలు చేస్తామని వారు చెబుతున్నారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో వారు అడిగిన రేటుకు పత్తిని రైతులు విక్రయిస్తున్నారు.

ముంపులోనే పంటలు..

మండలంలోని రావుపల్లిలో పంట పొలాలు ఇంకా ముంపులోనే ఉన్నాయి. భారీ వర్షాలకు దేసూరిగెడ్డకు వరద ముంచెత్తింది. దీంతో దాని పరిధిలో ఉన్న సుమారు 100 ఎకరాలకు పైగా వరి పంట ముంపునకు గురైంది. చేతికి అందిన పంటకు నష్టం వాటిల్లిందని రైతులు కన్నీటిపర్యంతమవుతున్నారు.

నాగావళికి వరద

తోటపల్లి సాగునీటి ప్రాజెక్టు పరిధిలోని నాగావళి నదిలో గురువారం వరద ప్రవాహం నెలకొంది. తుఫాన్ కారణంగా ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో నదిలోకి భారీగా వరద వచ్చి చేరుతుంది. నదిలోకి 17,500 క్యూసెక్కులు రాగా, దిగువ ప్రాంతాలకు స్పిల్‌వే గేట్ల నుంచి 11,200 క్యూసెక్కుల నీటిని అధికారులు విడుదల చేశారు. ప్రాజెక్టు పరిధిలో 105 మీటర్లకు గాను 104.03 మీటర్ల నిల్వ సామర్థ్యం ఉంది. ఒడిశాలో అధికంగా వర్షాలు కురిస్తే వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉందని ప్రాజెక్టు జేఈ బి.కిషోర్‌కుమార్, ఆపరేటర్ కె.రామకృష్ణ తెలిపారు. ప్రాజెక్టు ప్రాంతంలో అధికారులు అప్రమ త్తంగా ఉన్నారు. నదీ తీర ప్రాంతవాసులకు అవసరమైన హెచ్చరికలు జారీ చేశారు.

ఐదు మేక పిల్లలు మృతి

తుఫాన్‌తో కురిసిన వర్షాలు, ఈదురుగాలుల కారణంగా ఉదయపురం పంచాయతీ అధ్వాన్నంగూడలో గురువారం ఐదు మేక పిల్లలు మృతి చెందాయి. గ్రామానికి చెందిన బిడ్డిక వెంకన్న తన ఐదు మేక పిల్లలను ఇంటి గడపలో కట్టాడు. వర్షానికి అవి తడిసిపోయి, గాలులకు తట్టుకోలేక మృతి చెందాయని వెంకన్న రోదిస్తున్నాడు. వాటి విలువ రూ. 50 వేలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

# కోనసీమ జిల్లా కపిలేశ్వరపురంలో నీట మునిగిన వరిచేను



మొంథా తుఫాన ముంచేసింది.. వరి పంటను తీవ్రంగా దెబ్బతీసింది. తుఫాన్‌కు ముందు రెండు రోజులు అల్పపీడనాలతో కురిసిన వర్షాలకు చేలల్లో నీరు చేరి పంట దెబ్బతినగా తీవ్ర తుఫానతో మరింత నష్టపోయింది. రోజుల తరబడి నీళ్లల్లో పంట నానిపోవడంతో ఎందుకూ పనికి రాకుండా పోయింది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా రూ.326కోట్లు నష్టం వాటిల్లినట్టు ప్రాథమిక అంచనా. నష్టం లెక్కింపు కొనసాగుతుండడంతో పెరిగే అవకాశం ఉంది. వరి, ఉద్యాన వన పంటలతో పాటు, ఆర్‌అండ్‌బీ, పంచాయతీ రాజ్ రోడ్లు దెబ్బతిన్నాయి. ఇళ్లు కూలిపోయాయి. విద్యుత శాఖకు నష్టం వాటిల్లింది. వేలాది ఎకరాల పొలాలు మునకలో ఉండడం తో యాప్ ద్వారా అంచనా వేస్తున్నారు. ఆయా జిల్లాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు నష్టాల అంచనాలు తేల్చే పనిలో పడ్డాయి.

కాకినాడలో రూ.98 కోట్లు

మొంథా తుఫాన జిల్లాలో అన్నదాతను నిలు వునా ముంచేసింది. భారీ ఈదురుగాలులు, కుండ పోత వానతో వరి వెన్నువిరిచింది. మరికొద్ది వారాల్లో చేతికి రానున్న పంటను చిదిమేసింది.దీంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్నదాతలు లబోదిబోమంటు న్నా రు. తుఫాన్ బలహీనపడి తీవ్ర అల్పపీడనంగా కొనసాగుతుండడంతో గురువారం పలు చోట్ల ఏక ధాటిగా కుండపోతగా వాన కురిసింది. ఎగువున భారీ వర్షాలతో ఒక వైపు గోదావరి.. మరో వైపు ఏలేరుకు వరద ముప్పు పెరుగుతోంది. మొంథా తుఫాన్ మంగళవారం అర్ధరాత్రి తీరం దాటడంతో వ్యవసాయశాఖ బుధవారం కాకినాడ జిల్లా వ్యాప్తం గా 368 గ్రామాల్లో బృందాలను ఏర్పాటు చేసి క్షేత్ర స్థాయిలో నష్టం అంచనాలు వేస్తోంది. ఖరీఫ్ సీజన లో కాకినాడ జిల్లాలో 2.35 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ సాగుచేయగా గురువారం నాటికి ప్రాథమికంగా 50,700 ఎకరాల్లో పంట నష్టపోయినట్లు గుర్తించా రు.ఈ నష్టం విలువ రూ.98 కోట్ల వరకు అంచనా. మొత్తం జిల్లాలో 261 గ్రామాల్లో నష్టం జరగ్గా పంట నష్టపోయిన అన్నదాతలు 33,596 మందిగా గుర్తిం చారు.ఇది పెరగనుంది. పంట నష్టం అంచనాలు పూర్తయ్యే సరికి వారం పట్టనుంది. అత్యధికంగా పెదపూడి మండలంలో 16 వేల ఎక రాల్లో వరి దెబ్బతింది. ధాన్యం తడిచి మొలకలు వచ్చేశాయి. గురువారం పర్యటించిన ఎమ్మెల్యే నల్లమిల్లి రామ కృష్ణారెడ్డి నష్టం తీవ్రతను మంత్రి అచ్చెన్నాయుడుకు ఫోనలో వివరించా రు. మొక్కజొన్న 200 ఎకరాలు, పత్తి 2,700 ఎకరాల్లో నష్టపోయింది.

తూర్పున రూ.80 కోట్లు

మొంథా కష్టమొచ్చింది..భారీ నష్టాన్ని మిగిల్చింది.. తుఫాన ప్రభావం కారణంగా ఈదురుగాలులు, భారీ వర్షాలకు జనజీవనం అస్త వ్యస్తమైంది. జిల్లా లో వివిధ శాఖలకు సంబం ధించి ప్రా?థమిక అం చనా ప్రకారం రూ.107 కోట్లకు పైగా నష్టం వాటిల్లింది.అధికారులు క్షేత్రస్థాయిలో అంచనాల్లో నిమ గ్నమయ్యారు.జిల్లాలో 209 గ్రామాలపై తుఫాన ప్రభావం చూపినట్టు అంచనా వేశారు. 10,626 మంది నష్టపోయారు. వ్యవసాయరం గంలో 2115 హెక్టార్ల పంటపై ప్రభావం పడింది. ఉద్యానవన పంటలు 581.4 హెక్టార్లలో నష్టం జరి గింది. జిల్లాలో 56 గృహాలు దెబ్బతిన్నాయి. 68 రిలీఫ్ సెంటర్లు ఏర్పాటు చేసి, 2718 మందికి పున రావాసం కల్పించారు. 18,872 మందికి ఆహారం, మంచినీటి ప్యాకెట్లు పంపిణీ చేశారు. జిల్లాలో 87.99 కిలోమీటర్ల మేర 48 ఆర్‌అండ్‌బీ రోడ్లు దెబ్బతిని రూ.54.57 కోట్ల నష్టం వాటిల్లింది. పంచాయతీ రాజ్‌కు చెందిన 33 రోడ్లు 69.465 కిలో మీటర్ల మేర దెబ్బతినగా రూ.45.81 కోట్లు నష్టం వాటిల్లింది.మైనర్ ఇరిగేషన వనరులు 21 దెబ్బతి నగా రూ.6.87 కోట్లు నష్టం జరిగింది. 123 వాటర్ ట్యాంక్‌లు డ్యామేజీ అయ్యాయి.జిల్లాలో 429 హెల్త్ సబ్-సెంటర్లు ఉన్నాయి. 251 మెడి కల్ క్యాంపులు ఏర్పాటు చేశారు. విద్యుత శాఖకు రూ.37.34 లక్ష లు నష్టం వచ్చినట్టు ప్రాథమిక అంచనా వేశారు.

కోనసీమలో రూ.148 కోట్లు

మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 78 వేల ఎకరాల్లో రూ.148 కోట్ల వరకు నష్టం వాటిల్లినట్టు ప్రాథమిక అంచనా. 22 మండలాలు, మూడు పట్టణాలు, ఒక నగర పంచాయతీ పరిధిలో జరిగిన పంట నష్టాలు నివేదికను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ జిల్లా యంత్రాంగాన్ని గురువారం ఆదేశించారు. నష్టాల అంచనాలో అధికార బృందాలు నిమగ్నమ య్యాయి. ఒకట్రెండురోజుల్లో తుఫాన్ నష్టాలను రూపొందించిన కలెక్టర్‌కు నివేదించనున్నారు. జిల్లాలో ఇప్పటివరకు ప్రాథమికంగా 31 వేల ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నట్టు గుర్తించారు. ప్రత్యేక బృందాలను నియమించి నష్టాలను అంచనా వేస్తున్నారు. కౌలు రైతులకు పరిహారం అందేలా చూడాలని ఆదేశించారు. జిల్లాలో 300 విద్యుత్ స్తంభాలతోపాటు 125 కిలోమీటర్ల పరిధిలో చెట్లు, వివిధ రకాల వృక్షాలు కుప్పకూలాయి. వాటిని యుద్ధప్రాతిపదికన తొలగించాలని నివేదించారు.జిల్లాలో 47 పాఠశాలల్లో డ్యామేజీలు అయినట్టు విద్యాశాఖ అంచనాలు రూపొందించాయి. రానున్న ఐదు రోజుల్లో నివేదికలు రూపకల్పనలు చేసి సమర్పించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశాలిచ్చారు.

తుఫాన బాధితులకు సాయమిలా..

తుఫాన్ వల్ల పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందిన బాధితులకు ప్రభుత్వం ప్రకటించిన నిత్యావసరాలతో పాటు కుటుంబానికి రూ.3 వేలు, ఒంటరి వ్యక్తులకు రూ.వెయ్యి వంతున పరిహారం అందించడానికి అధికార యంత్రాంగం ప్రణాళికలు సిద్ధం చేసింది. కాకినాడ తీరప్రాంతంలో ఉన్న 45 గ్రామాల్లో 30 వేల మత్స్యకార కుటుంబాలకు 50 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేయనున్నారు. చేనేత కార్మికులకు బియ్యాన్ని అందించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో వీటిని ప్రారంభించి మూడురోజుల్లోగా పంపిణీని పూర్తి చేయాలని ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో తలదాచుకుని ఇళ్లకు వెళ్లేవారికి ఉల్లిపాయలు, బంగాళాదుంపలు, వంటనూనె, పంచదారతోపాటు 25 కిలోల బియ్యం పంపిణీ చేయాలని సూచించారు. పశు సంవర్ధకశాఖ 50 శాతం రాయితీపై దాణాను పంపిణీకి సిద్ధం చేసింది.

వానలు..వరదలు..

తీవ్ర తుఫాన తీరం దాటి బలహీన పడి తీవ్ర వాయుగుండగా కొనసాగుతుండడంతో పలుచోట్ల భారీవర్షాలు కొనసాగుతున్నాయి. దీంతో జనం ఇబ్బందులు పడుతున్నారు. గురువారం ఉదయం పిఠాపురం, గొల్లప్రోలు, పెద్దాపురం,సామర్లకోట, యు.కొత్తపల్లి, గోపా లపురం తదితర మండలాల్లో 3 గంటల కుపైగా భారీగా కుండపోత వర్షం కురిసింది. దీంతో అధికారులు విద్యుత నిలిపివేశారు. మరో పక్క భారీ వర్షాలతో కాలువలు, చెరు వులు పొంగిపొర్లుతున్నాయి. కాకినాడ- సామర్లకోట రహదారిలో పలుచోట్ల భారీగా నీరు చేరిపోవడంతో ప్రయాణీకులు ఇబ్బంది పడుతున్నారు. అటు ఏలేరు రిజర్వాయరుకు ఎగువ నుంచి భారీగా ఇనఫ్లో కొనసాగు తుం డడంతో వరద ముప్పు పొంచి ఉంది. గురు వారం ఉదయం ఇనఫ్లో 38 వేల క్యూసెక్కు లకు చేరడంతో అధికారులు బెంబేలెత్తారు. ఇప్పటికే కాలువల ద్వారా నీరు 7 వేల క్యూసెక్కులకు దిగువకు వదులుతుండగా మరింత కిందకు వదిలితే అనేక మండలాలు వరద ముంపునకు గురయ్యే ప్రమాదం ఉండడంతో ఆందోళన చెందారు. కిర్లంపూడిలో ఒకచోట గండిపడడంతో ఇసుక బస్తాలు ఉంచారు. ఏలేరుకు వరద తగ్గుతూ పెరుగుతూ ఉండడంతో జిల్లా కలెక్టర్ షాన మోహన రిజర్వాయరును పరిశీలించారు. అన్నవరంలో పంపా రిజర్వాయరుకు వరద పోటెత్తుతోంది.దీంతో తుని రూరల్ పరిధిలోని తిమ్మాపురం శివారున రహదారులపై నీరుచేరింది.

నేటి నుంచి వేటకు ఓకే..

మొంథా తుఫాన ముప్పుతో సముద్రంలో చేపల వేటను అధికారులు నిషేధించారు. దీంతో మత్స్యకారులు ఇళ్లకే పరిమితమై ఇబ్బంది పడుతున్నారు.తుఫాన ముప్పు తొలగడంతో మత్స్యకారులు శుక్రవారం నుంచి వేటకు వెళ్లవచ్చని వాతావరణ శాఖ ప్రకటించింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస శిబిరాలు నేటితో నిలిపివేయనున్నారు.

# పాడేరు ఘాట్‌లో విరిగిపడిన కొండచరియలతో ధ్వంసమైన రోడ్డు


**నమస్తే హైదరాబాద్ :** మొంథా తుఫాన్ ప్రభావంతో జిల్లాలో పలు చోట్ల ఘాట్ రోడ్డులో కొండచరియలు విరిగిపడ్డాయి. పాడేరు ఘాట్ మార్గంలో గురువారం తెల్లవారుజామున కొండచరియలు విరిగిపడడంతో రోడ్డు ధ్వంసమైంది. అలాగే కృష్ణాదేవిపేట- చింతపల్లి జాతీయ రహదారి రంపుల ఘాట్ రోడ్డులో కొండచరియలు, బండరాళ్లు విరిగిపడ్డాయి. అనంతగిరి మండలంలోని డముకు- నిమ్మలపాడు రోడ్డులోని గొర్రెగుమ్మి గ్రామ సమీపంలో గురువారం ఉదయం కొండచరియలు, మట్టి జారిపడడంతో రోడ్డు మూసుకుపోయింది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అయితే అధికారులు యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టడంతో కొద్ది గంటల్లోనే సమస్య పరిష్కారమైంది.

పాడేరు ఘాట్ మార్గం సుమారు 25 కిలోమీటర్లుండగా, దానిలో కేవలం పది కిలోమీటర్ల పరిధిలోనే చెట్లు కూలడం, కొండచరియలు విరిగిపడడం వంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ప్రధానంగా అమ్మవారి పాదాలు ప్రాంతం నుంచి వంట్లమామిడి గ్రామం వరకు ఉన్న సుమారు పది కిలోమీటర్ల ఘాట్ మార్గంలోనే ఈ ప్రతికూల పరిస్థితులున్నాయి. గత నాలుగేళ్లుగా ఘాట్‌లో వ్యూపాయింట్, రాజాపురం సమీప ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడిన ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. అలాగే వ్యూపాయింట్‌కు సమీపంలో ఉన్న రెండు మలుపులు వద్ద భారీ వర్షం కురిస్తే, వరద నీరు నిల్వ ఉండడంతోపాటు అక్కడి కొండ నుంచి కిందికి మట్టి వచ్చి పడుతుంది. దీంతో ఆ సమయంలో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాహనాల డ్రైవర్లు అంటున్నారు. ఘాట్‌లో రాజాపురం సమీపంలోనే ఈ సమస్య అధికంగా రాజాపురం గ్రామానికి అటు, ఇటు సుమారుగా కిలో మీటరున్నర దూరంలో ఉన్న పెద్ద కొండ ప్రాంతం నుంచి మట్టి పెళ్లలు విరిగిపడి రోడ్డుపైకి వస్తుంటాయి. దీంతో భారీ వర్షం కురిస్తే ఆ ప్రాంతానికి వచ్చేసరికి డ్రైవర్ చాలా అప్రమత్తంగా ఉంటారు. పాడేరు నుంచి మైదాన ప్రాంతాలకు వెళ్లే క్రమంలో రాజాపురం దాటిన తరువాత ఉన్న కాఫీ తోటల నుంచి వర్షానికి మట్టి రోడ్డుపైకి కొట్టుకు వస్తుంది. ఘాట్‌లో కేవలం పది కిలోమీటర్ల పరిధిలోని ఈ సమస్య ఉంది. కాగా గురువారం తెల్లవారుజామున పాడేరు ఘాట్ రోడ్డులో వ్యూపాయింట్‌కు సమీపంలో కొండచరియలు విరిగిపడడంతో రోడ్డు ధ్వంసమైంది. అలాగే వ్యూపాయింట్‌కు సమీపంలో విరిగిపడిన కొండచరియల వలన అక్కడ రోడ్డు ధ్వంసం కాగా, అందులోని కొన్నిరాళ్లు కిందన ఉన్న మరో మలుపు వరకు దొర్లాయి. దీంతో అక్కడున్న చెట్లు కూలిపోయి రోడ్డుకు అడ్డంగా పడ్డాయి. అయితే రాత్రుళ్లు ఘాట్ మార్గంలో రాకపోకలు నిలిపివేయడంతో ఎటువంటి నష్టం జరగలేదు. రంపుల ఘాట్ రోడ్డులో.. గూడెంకొత్తవీధి: కృష్ణాదేవిపేట- చింతపల్లి జాతీయ రహదారి రంపుల ఘాట్ రోడ్డులో కొండచరియలు, బండరాళ్లు పడుతున్నాయి. దీంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. రాజమహేంద్రవరం నుంచి రంపుల ఘాట్, చింతపల్లి, పాడేరు, అరకులోయ మీదుగా విజయనగరం



వరకు జాతీయ రహదారి 516-ఈ నిర్మాణం జరుగుతోంది. రంపుల ఘాట్‌లో కొండలను తొలిచి రహదారిని నిర్మించారు. కొన్ని చోట్ల రక్షణ గోడ ఓ మాదిరి ఎత్తు వరకు నిర్మించారు. ఘాట్‌లో 80శాతం రహదారిని ఆనుకుని ఉన్న కొండ వద్ద ఎటువంటి రక్షణగోడ లేదు. మొంథా తుఫాన్ ప్రభావం వలన కురుస్తున్న వర్షాలకు కొండచరియలు, బండరాళ్లు రహదారిపై పడుతున్నాయి. గురువారం తెల్లవారుజామున రంపులఘాట్ రోడ్డులో పలు చోట్ల కొండచరియలు రహదారిపై పడ్డాయి.అనంతగిరిలో..అనంతగిరి: మండలంలోని డముకు- నిమ్మలపాడు రోడ్డులోని గొర్రెగుమ్మి గ్రామ సమీపంలో గురువారం ఉదయం కొండచరియలు, మట్టి జారిపడడంతో రోడ్డు మూసుకుపోయింది. అనంతగిరి ఎస్ఐ డి.శ్రీనివాసరావు వెంటనే స్పందించి ఎక్స్‌కవేటర్‌తో వాటిని తొలగించారు. దీంతో రాకపోకలకు మార్గం సుగమమైంది.తుఫాన్ నష్టంపై ప్రాథమిక అంచనామొంథా తుఫాన్ ప్రభావంతో జిల్లాలో ఏర్పడిన నష్టంపై అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. గురువారం నాటికి 554 పెంకుటిళ్లు దెబ్బతిన్నట్టు గుర్తించారు. 150 ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లినట్టు అంచనా వేశారు. 56 పశువులు మృతి చెందాయని గుర్తించారు. అలాగే వివిధ ప్రాంతాల్లో 40 చెట్లు, 90 వరకు విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. రోడ్లు, భవనాల శాఖకు చెందిన సుమారుగా 126 కిలో మీటర్ల పరిధిలో రోడ్లు ధ్వంసమయ్యాయని, వాటి నష్టం విలువ రూ.958 లక్షలు ఉంటుందని గుర్తించారు. 19 చోట్ల పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి 891 మందిని తరలించి అవసరమైన సదుపాయాలు కల్పించారు. తుఫాన్ బాధితులకు ఉచిత రేషన్‌తో పాటు ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సహాయాన్ని అందించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మొంథా తుఫాన్ ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా రూ.కోటి 20 లక్షలు నష్టం వాటిల్లినట్టు ప్రాథమిక అంచనా వేశారు.

# సినిమా



## మరికొన్ని గంటల్లో నిశ్చితార్థం..

టాలీవుడ్ లో మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్స్ హీరోల్లో ఒకరైన అల్లు శిరీష్ త్వరలోనే పెళ్లిపీటలెక్కనున్నాడు. నైనికా అనే అమ్మాయితో కలిసి కొత్త జీవితానికి శ్రీకారం చుట్టనున్నాడు. కొద్ది రోజుల క్రితం అల్లు శిరీషే స్వయంగా ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు. తాను నైనికా అనే అమ్మాయిని ప్రేమిస్తున్నాను అని, ఇంట్లో ఒప్పుకున్నారని, త్వరలోనే నిశ్చితార్థం చేసుకోబోతున్నాం అని ట్వీట్ చేశాడు. అందులో ఎంగేజ్మెంట్ డేట్ కూడా అనౌన్స్ చేశాడు. అయితే తనకు కాబోయే భార్య ఫేస్ మాత్రం రివీల్ చేయలేదు అల్లు శిరీష్. అయితే ఇటీవల అల్లు వారింట్లో జరిగిన దీపావళి సెలబ్రేషన్స్ లో నైనికా కూడా సందడి చేసింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు కూడా నెట్టింట వైరల్ గా మారాయి.కాగా అల్లు శిరీష్- నైనికాల నిశ్చితార్థం శుక్రవారం (అక్టోబర్ 31)న జరగాల్సి ఉంది. హైదరాబాద్ లోని తమ సొంతింట్లోనే ఈ గ్రాండ్ ఎంగేజ్మెంట్ వేడుకకు ప్లాన్ చేశారు. ఇందుకోసం అట్టహాసంగా ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయి. అయితే మరికొన్ని గంటల్లో ఎంగేజ్మెంట్ జరగనుండగా అల్లు శిరీష్ తన ఇన్ స్టా గ్రామ్ స్టోరీస్ లో షేర్ చేసిన ఒక పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. వర్షం పడుతుండగా ఎంగేజ్మెంట్ డెకరేషన్ వర్క్స్ ఫొటో తీసిన శిరీష్.. 'చలికాలంలో అవుట్‌డోర్ నిశ్చితార్థం ప్లాన్ చేశాను%ొా% కానీ వాతావరణం, దేవుడికి వేరే ప్లాన్స్ ఉన్నాయ్' అని రాసుకొచ్చారు. దీంతో ఈ పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారింది.కాగా అల్లు శిరీష్ ఎంగేజ్మెంట్ వేడుకను గ్రాండ్ గా ప్లాన్ చేశారట. అవుట్‌డోర్‌లో, వెన్నెల వెలుతురులో స్టేజ్ ఏర్పాటు చేయాలని ప్లాన్ చేశారట. కానీ మోథా తుఫాన్ ప్రభావంతో హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఎంగేజ్మెంట్ ఏర్పాట్లకు తీవ్ర ఆటంకం కలుగుతోందట. వర్షం తగ్గిపోయి వాతావరణం సహకరిస్తే ఔట్‌డోర్‌లోనే ఎంగేజ్మెంట్ వేడుక నిర్వహించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఒక వేళ వర్షాలు ఆగకపోతే సింపుల్‌గా ఇంట్లోనే కుటుంబ సభ్యుల మధ్య నిశ్చితార్థం జరగనుందని సమాచారం. ఈ వేడుకకు కేవలం అల్లు, మెగా కుటుంబ సభ్యులు, నైనికా ఫ్యామిలీ మాత్రమే హాజరుకానున్నారని సమాచారం.





## తియ్యని శత్రువు..

కాల్షియం శరీరానికి చాలా ముఖ్యమైన ఖనిజం. ఇది ఒంట్లో ఎముకలు, దంతాలను బలంగా ఉంచడమే కాకుండా రక్తపోటు, కండరాల నియంత్రణ, కణాల పనితీరును నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. అయితే ఎముకలను బలహీనపరిచే కొన్ని ఆహారాలు ఉన్నాయి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..

శీతల పానీయాలు (సోడా)

ముఖ్యంగా శీతల పానీయాలను నేటి కాలంలో చిన్నా పెద్దా అందరూ ఇష్టపడతారు. అయితే ఇవి తాగడం వల్ల ఒంట్లో కాల్షియం లోపానికి కారణమవుతాయి. ఈ పానీయాలలో ఫాస్ఫోరిక్ ఆమ్లం ఉంటుంది. ఇది శరీరంలో కాల్షియం శోషణను నిరోధిస్తుంది. దీని కారణంగా ఎముకలు క్రమంగా బలహీనపడతాయి. కాబట్టి శీతల పానీయాలు తాగడం తగ్గించాలి.

రెడ్ మీట్, ప్రాసెస్ చేసిన మాంసం

ఎర్ర మాంసం (మేక మటన్), ప్రాసెస్ చేసిన మాంసం (ఉదా. సాసేజ్, బేకన్, హాట్ డాగ్స్) తీసుకోవడం వల్ల యూరిక్ యాసిడ్ సమస్యలు వస్తాయి. ఇది ఎముకలపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. ఈ పదార్థం శరీరంలో కాల్షియం శోషణను ప్రభావితం చేస్తుంది. దీని కారణంగా ఎముకల ఆరోగ్యం క్షీణిస్తుంది.కేకులు, క్యాండీలు, కుకీలు

కేకులు, క్యాండీలు, కుకీలు వంటి తీపి, ప్రాసెస్ చేసిన బేకరీ ఆహారాల్లో శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఇవి కాల్షియం శోషణకు ఆటంకం కలిగిస్తాయి. ఈ ఆహారాలు శరీరంలో మంటను కలిగిస్తాయి. అవి ఎముకలను బలహీనపరుస్తాయి. అందుకే తీపి ఆహారాలకు దూరంగా ఉండాలి.

టీ, కాఫీ


టీలో కెఫిన్ ఉంటుంది. ఇది శరీరంలో కాల్షియం శోషణను తగ్గిస్తుంది. మీరు ఎక్కువగా టీ తాగితే మీ ఎముకల ఆరోగ్యానికి చాలా ప్రమాదకరం. టీ లేదా కాఫీ అధికంగా తీసుకోవడం వల్ల ఎముకల నుంచి కాల్షియం తగ్గుతుంది. ఇది ఎముకలను బలహీనపరుస్తుంది. కాబట్టి టీ, కాఫీ తాగడం తగ్గించి, నీళ్లు, ఇతర కాల్షియం అధికంగా ఉండే పానీయాలు తీసుకోవాలి.

ఆల్కహాల్

ఆల్కహాల్ తాగడం వల్ల ఎముకలపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఆల్కహాల్ శరీరంలో కాల్షియం శోషణను తగ్గిస్తుంది. ఇది మీ ఎముకలను బలహీనపరుస్తుంది. ఇది పెళుసు ఎముకలకు కారణమవుతుంది. ఎముక పగుళ్ల రేటు పెరుగుతుంది. మీకు బలమైన ఎముకలు కావాలంటే మద్యం సేవించడం వెంటనే మానేయాలి.

నూనె పదార్థాలు

సమోసాలు, వేయించిన చికెన్, బజ్జీ వంటి నూనె పదార్థాలు రుచికి భలేగా ఉంటాయి. వీటిల్లోని కొవ్వు , అసమతుల్య కొవ్వులు శరీరంలో వాపుకు కారణమవుతాయి. దీనివల్ల శరీరంలో కాల్షియం శోషణ తగ్గుతుంది. ఎముకలు బలహీనపడతాయి. ఈ ఆహారాల వినియోగాన్ని కనిష్టంగా తగ్గించాలి. బదులుగా తేలికపాటి ఆహారం తీసుకోవాలి. తద్వారా మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.



## ఓ సారి మీరూ ట్రై చేయండి

నేచర్ మ్యాగజైన్‌లో ప్రచురితమైన ఓ అధ్యయనం ప్రకారం.. అరటిపండ్లు, మిరియాలు కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి భలేగా పనిచేస్తాయని వెల్లడించింది. దీనిని తినడం వల్ల ఆరోగ్యంగా ఉండటమే కాకుండా కొవ్వు కాలేయ సమస్యలతో బాధపడేవారికి ఇది అద్భుత సంజీవని. ఈ సమస్యలతో బాధపడేవారు క్రమం తప్పకుండా అరటిపండ్లను మిరియాలతో కలిపి తీసుకోవడం వల్ల సమస్య నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది.

ఫ్యాటీ లివర్ అనేది ప్రాథమికంగా నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్. మద్యం తాగని వారిలోనూ ఈ రకమైన సమస్య పెరుగుతోంది. ఇటీవల, ఢిల్లీలోని ఎయిమ్స్ నిర్వహించిన సర్వే ప్రకారం మన దేశంలో 38.6 శాతం మందికి ఈ రకమైన ఫ్యాటీ లివర్ సమస్య ఉందని తేలింది. వృద్ధులతోపాటు యువకులు కూడా ఈ సమస్యతో బాధపడుతున్నట్లు వెల్లడించింది. చాలా మందికి ఫ్యాటీ లివర్ ఉన్నట్లు నిర్ధారణ అవుతున్నట్లు వైద్యులు సైతం చెబుతున్నారు. చాలా మంది సకాలంలో ఈ వ్యాధి గుర్తించడం లేదు.

అరటిపండ్లలో విటమిన్ %దీ%6, విటమిన్ సి, డోపమైన్ యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవన్నీ కాలేయంలో పేరుకుపోయిన హానికరమైన పదార్థాలను తొలగిస్తాయి.

## సౌతాఫ్రికాతో ఫైనల్‌కు రెడీ..

గురువారం జరిగిన మహిళల వన్డే ప్రపంచ కప్‌లో ఏడుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ఆస్ట్రేలియాను ఐదు వికెట్ల తేడాతో ఓడించి భారత్ ఫైనల్‌లోకి ప్రవేశించింది. డివై పాటిల్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్ 48.3 ఓవర్లలో 5 వికెట్లకు 339 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. జెమిమా రోడ్రిగ్స్ 127 పరుగులతో, అమన్‌జోత్ కౌర్ 15 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు.

రిచా ఘోష్ 26 పరుగుల వద్ద అవుట్ అయింది. అన్నాబెల్ సదర్లాండ్ బౌలింగ్ లో కిమ్ గార్త్ క్యాచ్ ఇచ్చి ఔట్ అయింది. ఆమె హర్మన్‌ప్రీత్ కౌర్ (89 పరుగులు) ను కూడా అవుట్ చేసింది. స్మృతి మంధాన 24 పరుగుల వద్ద, షెఫాలి వర్మ 10 పరుగుల వద్ద ఔట్ అయ్యారు. ఇద్దరినీ కిమ్ గార్త్ అవుట్ చేశాడు. దీప్తి శర్మ (24 పరుగులు) రనౌట్ అయింది.

ఆస్ట్రేలియా తరపున ఫోబ్ లిచ్‌ఫీల్డ్ 119, ఎల్లీస్ పెర్రీ 77, ఆష్లీ గార్డనర్ 63 పరుగులు చేశారు. భారత్ తరపున స్పిన్నర్లు శ్రీ చరణి, దీప్తి శర్మ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. క్రాంతి గౌర్, అమంజోత్ కౌర్, రాధా యాదవ్ చెరో వికెట్ తీసుకున్నారు. ముగ్గురు బ్యాట్స్‌మెన్ కూడా రనౌట్ అయ్యారు.రెండు జట్ల ప్లేయింగ్-11..

భారత్: హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన, షెఫాలీ వర్మ, అమంజోత్ కౌర్, జెమిమా రోడ్రిగ్జ్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), దీప్తి శర్మ, రాధా యాదవ్, క్రాంతి గౌర్, శ్రీ చరణి, రేణుకా సింగ్ ఠాకూర్.

ఆస్ట్రేలియా: అలిస్సా హీలీ (కెప్టెన్ మరియు వికెట్ కీపర్), ఫోబ్ లిచ్‌ఫీల్డ్, ఎల్లీస్ పెర్రీ, బెత్ మూనీ, అన్నాబెల్ సదర్లాండ్, ఆష్లీ గార్డనర్, తహ్లియా మెక్‌గ్రాత్, కిమ్ గార్త్, సోఫీ మోలినెక్స్, అలానా కింగ్, మేగాన్ షుట్.



## 9 నెలల్లో 2 ఐసీసీ ట్రోఫీలే సాక్ష్యం: ద్రవిడ్

భారత మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మపై ప్రశంసలు కురిపించారు. "టీ20 క్రికెట్ పట్ల జట్టు విధానాన్ని రోహిత్ పూర్తిగా మార్చాడు" అని ఆయన అన్నారు. రోహిత్ కెప్టెన్ అయ్యి కోచ్‌గా బాధ్యతలు స్వీకరించినప్పుడు, ఇద్దరూ జట్టు బ్యాటింగ్ శైలిని మరింత దూకుడుగా, నిర్భయంగా, అధిక స్కోరింగ్ శైలిగా మార్చాలని నిర్ణయించుకున్నాడని ద్రవిడ్ వివరించారు. రోహిత్ శర్మ కెప్టెన్సీలో భారత్ తొమ్మిది నెలల్లో రెండు ఐసీసీ ట్రోఫీలను గెలుచుకుంది. భారత జట్టు 2024 జూన్‌లో టీ20 ప్రపంచ కప్‌ను, 2025 మార్చిలో ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌ను గెలుచుకుంది. "నేను రాకముందు ఏం జరిగిందో నేను మాట్లాడలేను" అని రాహుల్ ద్రవిడ్ ఒక ఇంటర్వ్యూలో అన్నారు. "కానీ నేను వచ్చినప్పటి నుంచి రోహిత్‌తో మా సంభాషణలు ఎల్లప్పుడూ మరింత దూకుడుగా క్రికెట్ ఆడటం గురించే ఉన్నాయి. ఆట ఆ దిశగా సాగుతుందని మేం చూసినందున దీన్ని మొదటి నుంచీ అమలు చేశాం. ఈ క్రెడిట్‌కు రోహిత్ అర్హుడు" అంటూ చెప్పుకొచ్చాడు.

భారత బ్యాటింగ్ ఇప్పుడు ప్రపంచానికి కొత్త బెంచ్‌మార్క్‌గా మారింది. భారత టీ20 బ్యాటింగ్ ఇప్పుడు ప్రపంచానికి కొత్త బెంచ్‌మార్క్‌గా మారిందని ద్రవిడ్ అన్నారు. ఈ విధానాన్ని మనం కొనసాగించినందుకు నేను సంతోషంగా ఉన్నాను. నేడు, భారత టీ20 బ్యాటింగ్ వేరే స్థాయిలో ఉంది. జట్టు దాదాపు 300 పరుగులు చేస్తుంది. మిగిలిన ప్రపంచం ఇప్పుడు భారతదేశంతో సరిపెట్టుకోవడానికి ప్రయత్నిస్తోంది. గత 3-4 సంవత్సరాలలో, ఇతర జట్లు కూడా మనం భారతదేశం లాగా ఆడాలని చెబుతున్నాయని తెలిపాడు."కోచ్‌లు వాతావరణాన్ని మాత్రమే సృష్టిస్తారు" అని రాహుల్ ద్రవిడ్ అన్నారు. కోచ్‌లు వాతావరణాన్ని మాత్రమే సృష్టిస్తారని, కానీ మైదానంలో రిస్క్ తీసుకునేది ఆటగాళ్లేనని అన్నారు. క్రెడిట్ ఆటగాళ్లకు, కెప్టెన్‌కు చెందుతుంది. మనం వారికి ఆత్మవిశ్వాసం ఇవ్వగలం, కానీ ఆడటం, పెద్ద షాట్లు కొట్టడం వారి ఇష్టం అంటూ చెప్పుకొచ్చాడు.

కోచ్ రాహుల్ ద్రవిడ్, రోహిత్ శర్మ జోడీ 2024లో భారతదేశాన్ని టీ20 ప్రపంచ కప్ విజయానికి నడిపించింది. భారత జట్టు దక్షిణాఫ్రికాను 7 వికెట్ల తేడాతో ఓడించిన సంగతి తెలిసిందే.




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..